మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

కేంద్రం కక్ష పూరిత వైఖరితో..

ఉపాధి పనులకు అడ్డంకులు..

జిల్లా పరిషత్ సర్వసభ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

- క్రమంగా ఉపాధి హామీ పనులకు ఎవరూ రాకుండా దానిని ఎత్తేయడం కేంద్రం లక్ష్యంగా అనిపిస్తున్నది
- పేద వాడికి మెరుగైన వైద్యం అందించాలనే బస్తీదవఖాల ఏర్పాటు
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 24 ప్రభాతవార్త: కేంద్ర బృందాలు తెలంగాణ ప్రభుత్వ పనులను ప్రశంసిస్తుంటే కేంద్ర ప్రభుత్వం మాత్రం ఏదో సాకులు చూపి అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నదని మంత్రి అన్నారు. బుధవారం జిల్లా పరిషత్ సర్వసభ సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి సింగిరెడ్డి హాజరైన మంత్రి మాట్లాడుతూ ఉపాధి హామీ ని నిర్వీర్యం చేసే దిశగా కేంద్రం ఆలోచిస్తుందని కేంద్ర ప్రభుత్వం కక్ష పూరితవైఖరితో ఉపాధి పనులు అడ్డంకులు వేస్తుందని మంత్రి మండిపడ్డారు. మొక్కలు నాటడం చెట్టు పెంచడం, నీళ్లు పోయడం మీదబ ఆంక్షలు విధిస్తుందని చెరువులలో పూడికతీసి రైతుల పొలాలకు తరలించడాన్ని ఆక్షేపిస్తుందని కక్షపూరితమైన చర్యలు కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని అన్నారు. క్రమంగా ఉపాధి హామీ పనులకు ఎవరూ రాకుండా దానిని ఎత్తేయడం కేంద్ర లక్ష్యంగా అనిపిస్తుందని తెలిపారు. కేంద్ర బృందాలు తెలంగాణ ప్రభుత్వ పనులను ప్రశంసిస్తుంటే కేంద్ర ప్రభుత్వం మాత్రం ఏదో సాకులు చూపిఅడ్డుకునే ప్రయత్నం చేస్తుందని అన్నారు. రైతులకు అందుబాటులో సంమృద్ధిగా ఎరువులు అందిస్తున్న తెలంగాణ ప్రభుత్వం ఎక్కడ ఇబ్బంది ఉన్నా నేరుగా నాకు కాల్ చేయాలని తెలిపారు. పశువైద్య కేంద్రాలలో సమస్యల పరిష్కారానికై కృషి చేస్తామని నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించేందుకు వేరుశనగ పరిశోధన కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. రైతులు అత్యధిక ఉత్పాధకత సాధించాలన్నదే తెలంగాణ ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు. రూ.5 కోట్లతో టౌన్ హాల్ నిర్మాణం, సర్వవర్గ సామూహిక భవనాలు ఎస్టీ తాండల కోసం రూ.18.27 కోట్లు కేటాయింపు 17 రహదారులకు రూ.1.20 కోట్ల తో గిరిజన భవన నిర్మాణం పంచాయితీ రాజ్ శాఖ కింద రూ.17.49 కోట్లతో 300 రహదారుల మరమ్మతులకు అనుమతులు వచ్చాయని వెంటనే పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో కొత్తగా 16,023 ఆసరా పెంచన్లు వెంటనే పంపిణీ కి చర్యలు తీసుకోవాలని వచ్చే నెల నుండి లబ్దిదారుల ఖాతాలలోకి నగదు జమ కానుందని తెలిపారు. మహిళా సంఘాల స్వశక్తితో ఎదిగేలా వారిని ప్రోత్సహించాలని మామిడి పండ్లు, సీతాఫలాల ఆదారిత ఉత్పత్తులు, పాల ఉత్పత్తుల పై మహిళా సంఘాలు దృష్టి సారించాలని తెలిపారు. సాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా సంబందిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధులు కాలువల వెంట తిరిగి సకాలంలో కాలువలలో జమ్ము తొలగించడానికి కృషి చేయాలని ఆదేశించారు. చిన్నమారుడు ఎత్తిపోతల పథకం మోటార్లను వెంటనే మరమ్మత్తు చేసి వారంలో అందుబాటులోకి తేవాలని అన్నారు. 108 అంబులెన్సుల ద్వారా రోగులను ప్రైవేట్ ఆసుపత్రులకు తరలిస్తున్నారనే వార్తలు వస్తున్నాయని మరోసారి అలాంటి వార్త నా దృష్టికి రావద్దని పేర్కొన్నారు. వనపర్తి మెడికల్ కళాశాలకు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుండి ఫైనల్ అనుమతులు వచ్చాయని తెలిపారు. గిరి వికాస్ పథకంలో లబ్దిదారుల ఎంపిక పై విచారణకు ఆదేశాలు జారీ చేశారు. బస్తీ దవఖానా జిల్లా కేంద్రంలోని 31వ వార్డులో నూతన బస్తీ దవఖానాను ప్రారంభించారు. బస్తీ దవఖానా ద్వారా పేద ప్రజలకు ఆరోగ్యం కాపాడడానికి అందుబాటులో ఉంటుందని మంత్రి అన్నారు. రూ.13.20లక్షల తో ఏర్పాటు చేసిన బస్తీ దవఖాన ప్రస్తుతం ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. పేద వాడికి మెరుగైన వైద్యం అందించాలనే బస్తీ దవఖానాలు తోడ్పాటు అందిస్తాయని మంత్రి తెలిపారు. సమావేశానికి హాజరైన వారిలో కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి, అదనపు కలెక్టర్ (లోకల్‌బాడీ)ఆశీశ్ సంగ్వాన్, జడ్పీ సీఈఓ వెంకట్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, వక్ఫ్ బోర్డు మెంబర్ జహంగీర్, జిల్లా వైద్యాధికారి డా.రవిశంకర్, డా.సాయినాథ్, కౌన్సిలర్ రాధాకృష్ణ, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు

ప్రాజెక్టుల కింద చేపట్టిన భూసేకరణ త్వరగా పూర్తి చేయాలి

అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 24 ప్రభాతవార్త : సాగునీటి ప్రాజెక్టులు, జాతీయ రహదారి, రైల్వే తదితర ప్రాజెక్టుల కింద చేపట్టిన భూసేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన కలెక్టర్ కార్యాలయం నుండి ఇంజనీరింగ్ అధికారులు, తహసిల్దారులు, సంబంధిత శాఖల అధికారులతో ఒకేసారి విడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. పునరావాస కేంద్రాలలో పనులకు సంబంధించి పూర్తిస్థాయిలో పనులు జరగాలని, పునరావాస కేంద్రాలలో భూసేకరణ ఎలాంటి ఇబ్బంది లేకుండా పూర్తి చేయాలని చెప్పారు. వచ్చేనెల 2న ఆర్‌అండ్‌ఆర్ సైట్ల ఖరారుకై అధికారులతో పాటు, సంబంధిత ఎమ్మెల్యేతో సైట్లు తనిఖీ చేసే కార్య క్రమాన్ని చేపట్టాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ ఆర్‌అండ్‌బి తదితర శాఖల ద్వారా చేపట్టిన ఆర్‌అండ్‌ఆర్ పనులను వేగవంతం చేయాలని, పనుల వేగవంతానికి అవసరమైతే సమావేశాన్ని నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్‌కు సూచించారు. కోస్గి- చించోలి రహదారికి సంబంధించి 3-డి పబ్లికేషన్‌కు త్వరితగతిన చర్యలు చేపట్టాలని, ఈ భూసేకరణ వేగవంతం చేయాలని అన్నారు. రైల్వే ప్రాజెక్టుల కింద పేరూర్ భూసేకరణ అవార్డు దశలో ఉన్నట్లు అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కోయిల్‌సాగర్‌కు సంబంధించి భూసేకరణ చేసే భూమికి సంబంధించి భూసేకరణ అధికారి, ఆర్డీఓ, ఇరిగేషన్ అధికారులు, తహసిల్దార్లు ఇదివరకు భూసేకరణ చేయలేదని ధృవీకరణ పత్రం సమర్పించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆయా ప్రాజెక్టుల వారిగా సమీక్షించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, స్పెషల్ కలెక్టర్ పద్మశ్రీ, ఆర్డీఓ అనిల్‌కుమార్, ఇరిగేషన్ ఎస్ఈ చక్రధరం, ఆర్‌అండ్‌బి ఎస్ఈ నర్సింగ్‌రావు, మిషన్ భగీరథ ఈఈ వెంకటేశ్‌రెడ్డి, ఇరిగేషన్ ఇంజనీర్లు, సర్వే ల్యాండ్ రికార్డు ఎడి చంద్రశేఖర్ సమావేశానికి హాజరు కాగా విడియో కాన్ఫరెన్స్ ద్వారా తహసిల్దారులు, ఇంజనీరింగ్ అధికారులు హాజరయ్యారు.

విడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్. వెంకట్రావు

పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి..

ధరణి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటిని తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు ఆదేశించారు. బుదవారం ఆయన కలెక్టర్ కార్యాలయంలో ధరణిపై కలెక్టర్ కార్యాలయ విభాగాల అధిపతులు, మండల తహసిల్దార్‌లతో విడియో కాన్ఫరెన్స్, సమావేశం ద్వారా సమీక్షించారు. నాలా, జిఎల్ఎం, కోర్టు కేసులు, టిఎం-33, పిఓపి, సర్వేషన్ తదితర దరఖాస్తులను తహసిల్దార్ వారిగా సమీక్షిస్తూ వారి వారి స్థాయిలలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటిని తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. పెండింగ్ కేసులు ఎక్కువగా ఉన్నందున తహసిల్దార్ ధరణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. అలాగే కలెక్టర్ కార్యాలయంలో ఆయా సెక్షన్ల వారిగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను కూడా పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, ఆర్డీఓ అనిల్‌కుమార్, ఎఓ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యానపంటలపై రైతులకు అవగాహన కల్పించాలి

- ఆర్టికల్చర్ అధికారులకు ఎమ్మెల్యే ఆల ఆదేశం

దేవరకద్ర రూరల్, ఆగస్టు 24 ప్రభాతవార్త: దేవరకద్ర నియోజకవర్గంలోని రైతులకు ఉద్యానపంటలపై రైతులకు ఆర్టికల్చర్ అధికారులు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. దేవరకద్ర నియోజకవర్గంకు సంబందించి బుధవారం అయిల్‌ఫామ్ పంటలపై సంబందిత అధికారులతో ఎమ్మెల్యే ఆల సమావేశమయ్యారు. అయిల్‌ఫామ్ పంటలపై అధికారులు వెంటనే రైతులతో ఓ సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ విషయంలో వచ్చే వారంలో నియోజకవర్గంకు సంబందించి రైతులందరితో రైతు అవగాహన సదస్సును కూడ ఏర్పాటు చేయ్యాలని సూచించారు. దేవరకద్ర నియోజకవర్గంలో అయిల్‌ఫామ్ పంటల అభివృద్ధి ఎక్కువ మొత్తంలో సాగు అయ్యే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు ఏమైన సందేహాలు ఉంటే వాటిని సంబందిత అధికారులు వెంటనే నివృత్తి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే ఆల ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్టికల్చర్ జిల్లా అధికారి సాయిబాబ, నియోజకవర్గ అధికారి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు సూచనలు ఇస్తున్న ఎమ్మెల్యే ఆల

అర్హులందరికి అక్రిడేషన్ కార్డులు

- జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, ఆగస్టు 24 ప్రభాతవార్త : జిల్లా పి. ఉదయ్‌కుమార్ అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటి సమావేశం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జిఓఎంఎస్ నంబర్ 239, తేది.15.07.2016 ద్వారా జారీ అయిన తెలంగాణ రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ నిబంధనలు -2022లో నిర్దేశించిన అర్హతలు కలిగిన 51 మందికి జర్నలిస్టులకు రెండవ విడతగా 2022-2024 ద్వైవార్షిక కాలానికి అక్రిడిటేషన్లు ఇవ్వాలని నిర్ణయించినట్లు కలెక్టర్ తెలిపారు. నిబంధనల ప్రకారం సమర్పించాల్సిన కొన్ని డాక్యుమెంట్లు సమర్పించని కారణంగా కొన్ని దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచడం జరిగిందని, ఏ దరఖాస్తును తిరస్కరించలేదన్నారు. రెండవ విడత అక్రిడేషన్ కోసం మొత్తం 103 దరఖాస్తులు రావడం జరిగిందని, నిబంధనలలో నిర్దేశించిన డాక్యుమెంట్లను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి, వాటి ప్రింట్ కాపీలను సమాచార పౌర సంబంధాల శాఖ, అధికారి కార్యాలయంలో అందజేసిన ఎడల వాటన్నింటిని తదుపరి తై వార్షిక జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటి సమావేశంలో పరిశీలించి అర్హులకు అక్రిడేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. సమావేశంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పి. సీతారాం, ఉమ్మడి జిల్లా రేడియో ఇంజనీర్ ఇస్రానాయక్, ఆర్టీసి ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ డివిస్వామి, కమిటి సభ్యులు జెమిని సురేష్, పరిపూర్ణం, టి. విజయ్, కపిలవాయి రాజు, కపిలవాయి విజయ్‌కుమార్, మాధవరెడ్డిలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్

ప్రజల మన్ననలు పొందుతున్న పథకాలు

- ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, ఆగస్టు 24, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రాభివృద్ధి కాంక్షిస్తూ సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన పథకాలు ప్రజల చేత మన్ననలను పొందుతున్నాయని అధికార పార్టీ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. తెలంగాణ పథకాలు దేశం గర్వించేలా ఉన్నాయని, ముఖ్యమంత్రి కేసీఆర్ సుస్థిరమైన సమర్థపాలనను అన్ని వర్గాల ప్రజలు కీర్తిస్తున్నారని ఆయన కొనియాడారు. కల్వకుర్తి పట్టణానికి చెందిన ఈశ్వరయ్యకు మంజూరైన రూ.1లక్ష, జిల్లెల్లకు చెందిన సరోజకు మంజూరైన రూ.1.50లక్షలు, మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామానికి చెందిన శ్రీకాంత్‌కు మంజూరైన రూ.25వేలు, ఆమనగల్లు మేడిగడ్డకు చెందిన అంకితకు మంజూరైన రూ.14వేల చొప్పున మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు అండగా నిలుస్తుందన్నారు. పథకం అమలులో ప్రభుత్వ తీరును ఆయన కొనియాడారు. ఉమ్మడి రాష్ట్రంలో నిరాధరణకు గురైన సీఎం రిలీఫ్ ఫండ్ పథకాన్ని ప్రత్యేక రాష్ట్రంలో సమర్థవంతంగా నిర్వహిస్తూ ఎంతో మంది అభాగ్యులకు అండగా నిలిచిందన్నారు. కష్టాలలో ఉన్న పేదలకు ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేయాలని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి నాయకులకు సూచించారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు ఉన్నారు.

ప్రజా సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

- జడ్చర్ల ఎమ్మల్యే డా.సి. లక్ష్మారెడ్డి

జడ్చర్ల, ఆగస్టు 24 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలోని సబ్బండ వర్గాల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని సీఎం కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజలకు వరంగా మారాయని జడ్చర్ల ఎమ్మెల్యే డా.సి.లక్ష్మారెడ్డి అన్నారు. జడ్చర్ల నియోజకవర్గం నవాబ్‌పేట మండల పరిధిలోని తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యుడు మన్నె శ్రీనివాస్‌రెడ్డితో బుధవారం ఆయన కళ్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ అని అన్నారు. పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్ల కోసం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లాంటి పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని ఈ పథకాలు దేశంలో మరెక్కడా లేవన్నారు. రైతులకు 24 గంటల నాణ్యమైన కరెంటును అందిస్తున్నామని, అలాగే రైతుభీమా, రైతుబంధు పథకాల ద్వారా రాష్ట్రంలో రైతులకు చేయూతనందిస్తున్నామని తెలిపారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి నల్లద్వారా మంచినీటి సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. అనంతరం మండల పరిధిలోని 98 మందికి రూ. కోటి విలువైన కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అదే విధంగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మండల పరిధిలో 20 మందికి మంజూరైన 11.40 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని గర్భిణులకు విడుదల చేసిన న్యూట్రిషన్ కిట్‌లను వారు అందజేశారు. ఆరోగ్యవంతమైన పిల్లలకు జన్మనివ్వాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం న్యూట్రిషియన్ కిట్లను అందజేస్తుందని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తెలిపారు. అనంతరం ఆయన నవాబ్‌పేట మండలం రాంసింగ్ తండా ఆంజనేయస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామస్తులతో కలిసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అనంతయ్య, జడ్పీటిసి రవిందర్‌రెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్, తెరాస మండల అధ్యక్షులు మాడెమోని నర్సింహులు, వైస్ ఎంపిపి సంతోష్‌రెడ్డి, మార్కెట్ ఛైర్మన్ లక్ష్మయ్య, తహసిల్దార్ రాజేందర్‌రెడ్డి, ఎంపిడిఓ శ్రీలత, భగీరథ ఏఈలు ప్రశాంత్, శమిముల్లా, ముడా డైరెక్టర్ చెన్నయ్య, కో ఆప్షన్ సభ్యులు తాహెర్, నాయకులు ప్రతాప్, శంకర్‌నాయక్, అబ్దుల్లా, నవనీత్ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే, ఎంపి

రసభాసగా సర్వసభ్య సమావేశం

- ఆర్డీఓను బదిలీ చేయాలని పట్టుబట్టిన ప్రజా ప్రతినిధులు

వెల్దండ, ఆగస్టు 24, ప్రభాతవార్త: గత రెండు నెలల నుంచి వాయిదా పడుతున్న మండల సర్వసభ్య సమావేశం బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ విజయజైపాల్‌నాయక్ అధ్యక్షతన కొనసాగిన సభ రసభాసగా మారింది. సమావేశ ప్రారంభ సమయంలో అధికార పార్టీకి చెందిన ఎంపీటీసీలు, సర్పంచ్‌లు హాజరు కాకపోవడంలో అంతార్యమేమిటని, 11 గంటలకు సమావేశమని సూచిస్తే 3 గంటలకు ఎందుకు మార్చారంటూ, మీకిష్టమొచ్చినట్లు సమావేశాన్ని నిర్వహిస్తారా అని ఎంపీటీసీలు మోతిలాల్‌నాయక్, చక్రవర్తిగౌడ్, వెంకట్‌రెడ్డిలు ప్రశ్నించారు. ఇప్పటి వరకు సర్వసభ్య సమావేశంలో ప్రశ్నించిన సమస్యలకు పరిష్కారం లభించలేదని వారు దుయ్యబట్టారు. కాలం వెల్లదీసుకోవడానికే సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఉందని, మండల పరిధిలోని స్పెక్ట్రా, స్టాండ్‌స్టోన్ వెంచర్లలోని ప్రభుత్వ, పేదల భూములు అన్యాక్రాంతమవుతున్నాయనే విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకొచ్చిన అధికారుల్లో ఎలాంటి చలనం లేదన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆర్డీఓ రాజేష్‌కుమార్ ఇక్కడే విధులు నిర్వర్తిస్తున్నారని, భూముల్లో అక్రమాలు చోటు చేసుకుంటున్న పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని, ఆర్డీఓను వెంటనే బదిలీ చేయాలంటూ భీష్మించుకొని కూర్చున్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలంటే క్రింది స్థాయి విద్యుత్ సిబ్బందికి డబ్బులు ముడితేనే పనులు చేపడుతున్నారని, లేనిచో పనులను గాలికి వదిలేస్తున్నారన్నారు. గత 20 రోజుల క్రితం చెర్కూర్ గ్రామంలో మన ఊరు మన బడి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఎలా ప్రారంభిస్తారని సర్పంచ్ రేవతి రాజశేఖర్ సభ దృష్టికి తీసుకొని రాగా.. ఇట్టి విషయంపై జెడ్పీటీసీ, సర్పంచ్ రేవతి రాజశేఖర్‌లకు కొద్దిసేపు వాగ్వాదం చోటు చేసుకుంది. వెల్దండ నుంచి చారకొండకు వెళ్లే బీటీ రోడ్డుపై భైరాపూర్ వద్ద వాగు ఉధృతి ఎక్కువ అయితే రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతుందని సర్పంచ్ దార్లకుమార్ సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్యాక్రాంతమైన భూముల విషయంపై పోలీసుల సహాయంతో సర్వే చేపట్టాలని తహసీల్దార్‌కు ఆదేశించారు. వెంచర్ల లేఅవుట్లలో గ్రామ పంచాయతీలకు కేటాయించిన 10 శాతం భూముల పూర్తి వివరాలను సేకరించాలన్నారు. గ్రామాలాభివృద్ధికి టీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని, మండలాభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. సమావేశానికి హాజరు కాని అధికారులపై చర్యలు చేపట్టాలన్నారు. ఆయా శాఖల అధికారులు తమ తమ నివేధికలను చదివి వినిపించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ధ్యాప విజితారెడ్డి, తహసీల్దార్ చంద్రశేఖర్, సీఐ రామకృష్ణ, వైస్ ఎంపీపీ శాంతిగోపాల్‌నాయక్, రైతు కన్వీనర్ భాస్కర్‌నాయక్, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉంది

ది మహబూబ్‌నగర్ గ్రేన్స్ అండ్‌సీడ్స్ మర్చంట్ అసోసియేషన్ కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 24 ప్రభాతవార్త : చిన్న చిన్న గొడవలను పెద్దవి చేసి రాష్ట్రాన్ని వల్లకాడు చేయాలని కొన్ని దుర్మార్గ శక్తులు కుట్రలు చేస్తున్నాయని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. రాష్ట్రాన్ని, మన మహబూబ్‌నగర్‌ను మతతత్వ శక్తుల నుండి కాపాడుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. పట్టణంలోని కొత్తగంజిలో ఉన్న శ్రీ లక్ష్మి నరసింహస్వామి కళ్యాణ మండపంలో జరిగిన ది మహబూబ్‌నగర్ గ్రేన్స్ అండ్ సీడ్స్ మర్చంట్ అసోసియేషన్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అధ్యక్షుడు ఓం ప్రకాష్, ప్రధాన కార్యదర్శి మేడం ప్రకాష్, సహ కార్యవర్గం సభ్యులతో మ ంత్రి ప్రమాణ స్వీకారం చేయించారు. మంత్రి మాట్లాడుతూ ఒకప్పుడు మహబూబ్‌నగర్, హైదరాబాద్‌లో మత కలహాలతో భయం భయంగా ఉండేదని ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా చేశామన్నారు. ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో చిచ్చు రేపాలని కొందరు కుట్రలు చేస్తున్నారని మంత్రి విమర్శించారు. అరాచక శక్తులను అందరం కలిసి కట్టడి చేయాలని ఆయన కోరారు.

సమైక్య రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయం...

సమైక్య రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా ఉండేదని, సకాలంలో వర్షాలు లేక బోర్లు బావులు ఉన్న సరైన విద్యుత్ సరఫరా లేక పంటలు పండక రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడేవారని తెలిపారు. సమైక్య రాష్ట్రంలో వ్యవసాయాన్ని అప్పటి ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడం వల్ల రైతుల పరిస్థితి దయనీయ ంగా మారిందన్నారు. ఆ పరిస్థితుల్లో మార్కెట్ బోసిపోయి ఉండేదన్నారు. స్వరాష్ట్రం ఏర్పడిన తరా ్వత రైతులు కష్టాలు తీరడం పాటు వ్యవసాయం పండగ అయిందన్నారు. అప్పుడు వ్యాపారాలు లేక దిగాలు పడిన వ్యాపారులు కూడా ఇప్పుడు సంతోషంగా ఉన్నారని మంత్రి తెలిపారు. స్వేచ్ఛగా వ్యాపారాలు జరిగేలా చూస్తున్నామని తెలిపారు. సమైక్య రాష్ట్రంలో వ్యాపారులను పలువురు తీవ్ర వేధింపులకు గురిచేస్తే ఇప్పుడు ఆ వర్గాలు సంతోషంగా వ్యాపారం చేస్తున్నాయన్నారు. 24 గంటల కరెంటు ఇస్తూ వ్యాపారులు, పరిశ్రమలను ప్రోత్సహిస్తుండడంతో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్నారని మంత్రి తెలిపారు. ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటి ఛైర్మన్ రహమాన్, మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ చెరుకుపల్లి రాజేశ్వర్, వైస్ ఛైర్మన్ గణేష్, కౌన్సిలర్ జాజిమొగ్గ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేయిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

గుడెబల్లూరు వద్ద క్వారీ ఏర్పాటు

- ప్రజాభిప్రాయం సేకరించిన అధికారులు

నారాయణపేట, ఆగస్టు 24 ప్రభాతవార్త : మాగనూరు మండలం నల్లగుట్ట వద్ద 68 సర్వే నంబర్ శివారులో, కృష్ణ మండలం గుడెబల్లూరు శివారులో సర్వే నం.355 భూమిలో క్వారీ పనుల కోసం పదెకరాల 10 గుంటల భూమిని దివి మెటల్ ఇండస్ట్రీస్‌కు అనుమతులిచ్చేందుకు బుధవారం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. క్రషర్ ఏర్పాటుతో ఎలాంటి ఇబ్బందులు లేవని అధికారులు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి నియమ నిబంధనల ప్రకారం క్వారీ నడపాలని నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ పద్మజారాణి, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అధికారి సంగీతలు పేర్కొన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో వారు మాట్లాడుతూ దివి మెటల్ నిర్వాహకులకు ప్రభు

విఆర్ఎలకు సంఘీభావం తెలిపిన కాంగ్రెస్ నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

అడ్డాకుల, ఆగస్టు 24, ప్రభాతవార్త: తమ సమస్యలు తీర్చాలంటూ మండల కేంద్రంలో విఆర్ఎలు నిర్వహిస్తున్న సమ్మెకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ విఆర్ఎలకు అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కెసీఆర్ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేసి విఆర్ఎలను రోడ్డున పడేశారని విమర్శించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు నిరంజన్ గోరి విఆర్ఎలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దేవరకద్ర నియోజకవర్గం మైనారిటీ సెల్ అధ్యక్షులు షఫీ అహ్మద్, నాయకులు బాలరాజు, పరశురాములు, ప్రేమ్, శేఖర్ రెడ్డి, నవీన్ చారి, ఖాజామైనొద్దీన్, నిరంజన్ గోరి, హన్మంతు, కురుమూర్తి, రామకృష్ణ, ప్రసాద్, బురాన్, అంజి, కురుమూర్తి, కార్యకర్తలు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ ప్రిలిమినరీ ఎగ్జామ్ అవేర్నెస్ మీటింగ్

అవేర్నెస్ మీటింగ్‌లో మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ

నాగర్‌కర్నూల్ రూరల్, ఆగస్టు 24 ప్రభాతవార్త : ఆదివారం జరగబోయే కానిస్టేబుల్ ప్రిలిమినరీ అవేర్నెస్ మీటింగ్ నాగర్‌కర్నూల్ జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్ రామేశ్వర్ బుధవారం నిర్వహించారు. ఈ కానిస్టేబుల్ ప్రిలిమినరీ ఎగ్జామ్‌కి సంబంధించిన చీఫ్ సూపరింటెండెంట్‌లు, అబ్జర్వర్స్, ఇన్విజిలేటర్స్, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్‌లకు అవేర్నెస్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ మనోహర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం జరగబోయే కానిస్టేబుల్ ప్రిలిమినరీ ఎగ్జామ్‌లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని, విద్యార్థులకు ఎగ్జామ్ హాల్‌లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. సమావేశంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ భరత్, నాగర్‌కర్నూల్ డీఎస్పీ మోహన్‌కుమార్, ఏఆర్ డిఎస్‌పి దీపక్ చంద్ర, సిఐ హనుమంతు, ఎస్సై విజయ్‌కుమార్‌తో పాటు పోలీస్ సిబ్బంది హాజరయ్యారు.

ప్రతి పౌరుడు చట్టాలపై ఆవగాహణ కలిగి ఉండాలి
- ఆడిషనల్ జూనియర్ జడ్జ్ కీర్తి సింహ

న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న ఆడిషనల్ జూనియర్ జడ్జ్ కీర్తిసింహ

బిజినేపల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త : భారత పౌరులు ఆందరు చట్టాలపై ఆవగాహణ కలిగి ఉండాలని ఆడిషనల్ జూనియర్ జడ్జ్ కీర్తిసింహ ఆన్నారు. బుధవారం మండల పరిధిలోని లట్టుపల్లి గ్రామంలో రాష్ట్ర హైకోర్ట్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సధస్సులో ముఖ్యఆతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టాలపై ఆవగాహణ లోపం కారణంగా ఆనేక మంది సమయాన్ని వృథా చేసుకుంటున్నారని ఆన్నారు. ప్రతి ఒక్కరు చట్టాలపై పూర్తి ఆవగాహణ కలిగి ఉండాలని ఆన్నారు,100 రూపాయలకు మించి ఏ వస్తువు కోనుగోలు చేసిన రసీదులు తప్పని సరిగా తీసుకోవాలన్నారు. నకిలి విత్తనాలు ఆమ్మిన వారిపై కేసులు వేయవచ్చని తెలిపారు. బాల కార్మికులు బాలల ఆక్రమ రవాణా వంటి వాటిపై పూర్తిస్తాయి ఆవగాహణతో ఉండాలని ఆన్నారు,మహిళల సంక్షేమం రక్షణకోసం ఆనేక చట్టాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోని రక్షణ పోందాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ ఆసోసియేషన్ ఆధ్యక్షులు పర్వత్‌రెడ్డి, లోక్ ఆదాలత్ సభ్యులు సత్యనారాయణరావు, బాబు, శ్యాంప్రసాద్, పిపి తిరుపతయ్య, గ్రామ సర్పంచ్ వెంకటయ్య తదితరులు ఉన్నారు,

వీఆర్ఎల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి

వీఆర్ఎల సమ్మెలో బాగంగా బిక్షాటన చేస్తున్న దృశ్యం

బిజినేపల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త : వీఆర్ఎల సమస్యలపై సీఎం వేంటనే స్పందించాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెవిన్యూ వ్యవస్థలో పని చేస్తున్న వీఆర్ఎలకు సీఎం కేసిఆర్ ఆసెంబ్లీ సాక్షిగా ప్రకటించీన హామీలను నిలబెట్టుకోని తన చిత్తశుద్ధిని చాటుకోవాలని వీఆర్ఎ జేఎసి మండల ఆధ్యక్షులు సలేశ్వరం డిమాండ్ చేశారు. గత 30 రోజులుగా సమ్మె చేస్తున్న వీఆర్ఎలు బుదవారం స్థానిక, తహసిల్దార్ ఆంజిరెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఆర్ఎల సమ్మెలో బాగంగా బుదవారం బిక్షాటన చేయ్యడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించీ పే స్కేల్ ఆదారంగా జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, వీఆర్ఎలకు పనిబారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కో కన్వినర్ తలారి హుసేన్, జనరల్ సేక్రేటరీ ఆంజనేయులు, వసంత, వెంకటేష్, ఆరుణ, నరేష్ తదితరులు ఉన్నారు.

పంచాయితీ రాజ్ ఏఈ కి ఘన సన్మానం..

పాన్‌గల్ ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయితీరాజ్ ఏఈ ని సన్మానిస్తున్న ఎంపీడీఓ

పాన్‌గల్, ఆగస్టు 24 ప్రభాతవార్త: స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో 15 రోజుల పాటు జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్న పంచాయితీ రాజ్ ఏఈ సత్యంను బుధవారం ఎంపీడీఓ నాగేశ్వర్ రెడ్డి, మండల పంచాయితీ అధికారి రఘురాములు, ఏపీఓ కురుమయ్యలు ఘనంగా సన్మానించి మెమొంటో అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మంగళవారం జరిగిన వజ్రోత్సవాల ముగింపు సమావేశానికి అందుబాటులో లేని కారణంగా కార్యాలయంలో సన్మానించడం జరిగిందని తెలిపారు. మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాలలో వజ్రోత్సవాల విజవంతానికి కృషి చేసిన ప్రజాప్రతినిధులు పంచాయితీ కార్యదర్శులను జడ్పీటీసీ లక్ష్మి చంద్రశేఖర్ నాయుడు ఆధ్వర్యంలో మరోమారు మండల కేంద్రంలో సన్మానించే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ వరమ్మ, జూనియర్ అసిస్టెంట్ స్వప్న, చైతన్య, ఉపాధిహామి సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పోచమ్మ అమ్మవారికి పల్లకి సేవా

పల్లకి సేవ ను ఊరేగింపు చేస్తున్న భక్తులు

ఖిల్లాఘనపురం, ఆగస్టు 24 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని అన్‌పాడ్ శివారు ప్రాంతంలోని పోచమ్మ అమ్మవారికి పల్లకి సేవను ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో బుధవారం పల్లకి సేవ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. పోచమ్మ అమ్మవారి ఆలయం నుండి బస్టాండ్ ఆవరణ వరకు పురవీధుల గుండా అఖండ భజనలు, కోలాటాలు వేస్తూ యువత నృత్యాల మధ్య అమ్మవారి పల్లకి సేవను కన్నుల విందుగా నిర్వహించారు. దారి పొడువున అమ్మవారి పల్లకి సేవను మోస్తున్న వారికి మహిళలు పాదాలు కడిగి పునీతులయ్యారు. గురువారం నిర్వహించే బోనాల పండుగ సందర్భంగా పల్లకి సేవను ముందు రోజు నిర్వహిస్తున్నమని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. బోనాల పండుగను గురువారం చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వివరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా ఆలయం చుట్టు ప్రదక్షణలు చేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ఆలయం ఆవరణ విద్యుత్ లైట్లతో అలంకరించి మిరుమిట్లు కొలిపోలే ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం పెద్దలు సత్యం, శ్రీనివాసులు, రాంచందర్, శేఖర్, చెన్నయ్య, విష్ణు, శ్రీనివాసులు కృష్ణయ్య గౌడ్, మధు తదితరులు పాల్గొన్నారు.

ఐఐఐటి బాసరలో విద్యార్థి మృతిపై న్యాయ విచారణ జరిపించాలి
- బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కేశవరావు

ఆందోళన నిర్వహిస్తున్న బీఎస్పీ నాయకులు

నడిగడ్డ,ఆగస్టు 24 ప్రభాతవార్త : ఐఐఐటి బాసరలో అనుమానాస్పదంగా ఉరి వేసుకుని సురేష్ అనే ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని జోగులాంబ గద్వాల జిల్లా బిఎస్పీ అధ్యక్షులు కేశవరావు డిమాండ్ చేశారు. ఈ ఘటనను నిరసిస్తూ బుధవారం గద్వాల జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జి ఎంసి కేశవరావు, జిల్లా ఉపాధ్యక్షులు మణికుమార్, జిల్లా సెక్రెటరీ రేపల్లె రాజు, పట్టణ అధ్యక్షులు మండ్ల రవి, అలంపూర్ నియోజకవర్గ అధ్యక్షులు బి. మహేష్, అలంపూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు యామిని సుంకన్నలు మాట్లాడుతూ బాసర త్రిపుల్ ఐటి విద్యార్థులను పట్టించుకోని విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని, విద్యార్థి మరణం పట్ల ప్రభుత్వం అత్యున్నత స్థాయి విచారణ జరపాలని, విద్యార్థి కుటుంబానికి రూ. 50 లక్షల నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఐఐఐటి బాసరకు వచ్చి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, ఇప్పటి ప్రభుత్వానికి ఏ మాత్రం విద్యార్థుల పట్ల శ్రద్ధలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో మన బహుజన రాజ్యంలో బాసర త్రిబుల్ ఐటిఏ కాదు ప్రపంచ స్థాయిలో విద్యార్థుల విద్యకు ప్రాధాన్యత ఇస్తామని వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా ఇంచార్జి ఎంసి కేశవరావు, జిల్లా ఉపాధ్యక్షులు మణికుమార్, పట్టణ అధ్యక్షులు బోయ మండ్ల రవి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ రేపల్లె రాజు, గద్వాల నియోజకవర్గ ఉపాధ్యక్షులు చైతన్య కిరణ్, ఆనంద్‌రావు, బీఎస్పీ నాయకులు, ప్రధాన సెక్రెటరీ రవి, అలంపూర్ నియోజకవర్గ అధ్యక్షులు బి. మహేష్, అలంపూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు యామని సుంకన్న, సద్దాం హుస్సేన్, రబ్బాని, ఇటిక్యాల మండల కన్వీనర్ తిరుపాల్, ప్రేమ్‌కుమార్, ఉపేంద్ర, హనుమన్న, మహెంద్ర, రవి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి నిరంజన్ రెడ్డి ఆదేశానుసారం పల్లెనిద్ర కార్యక్రమం
నేడు ఆయా గ్రామ వార్డుల్లో పర్యటించనున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

శ్రీరంగాపురం, ఆగస్టు 24 ప్రభాతవార్త: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో బుధవారం జిల్లా స్థాయి, మండల స్థాయి, గ్రామ స్థాయి అధికారులతో మరియు ప్రజాప్రతినిధులతో పల్లెనిద్ర కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దేశంలోనే మొదటగా ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం ఇదే ప్రథమం మన రాష్ట్రంలో కూడా వనపర్తి నియోజకవర్గంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఈ కార్యక్రమానికి మొట్టమొదటి సారిగా శ్రీకారం చుట్టడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం పల్లెనిద్రలో భాగంగా అధికారులు ప్రజాప్రతినిధులు ఆయా గ్రామాస్థులతో ఒక సమావేశం ఏర్పాటు చేసి గతంలో చేసిన పనుల గురించి గానీ ఇప్పుడు జరగబోయే పనులను గుర్తించి మరుసటి రోజు ఆయా గ్రామాలలో ప్రతి వార్డులలో తిరుగుతూ ఎలాంటి సమస్యలు ఉన్నా ప్రజాప్రతినిధులు మరియు అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి గ్రామాలలో ఏఏ సమస్యలు ఉన్నాయో తెలుసుకొనుటకు వాటిని ఏ విధంగా పరిష్కరించాలని త్వరితగతిన వాటి అమలు చేసే విధంగా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని అందుకే మంత్రి ఇలాంటి కార్యక్రమానికి రాష్ట్రంలోనే మొదటిగా వనపర్తి నియోజకవర్గంలో శ్రీకారం చుట్టడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అవసరమయ్యే పథకాల అమలులో భాగంగా ఎంతవరకు ప్రజలకు అందుతున్నాయో తెలుసుకోవడానికి ఇప్పుడు అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు కాకుండా ఇంకా ఎలాంటి పథకాలు ప్రవేశపెడితే ప్రజలకు మేలు జరుగుతుందనే భావనతో ప్రభుత్వం ఈ కార్యక్రమం జరిపిస్తుంది. సంక్షేమ పథకాల అమలు విషయంలో ఇప్పటికే భారతదేశంలోనే యావత్ ప్రజల చూపు తెలంగాణ వైపు చూసే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ఉందని, ప్రతి గ్రామాల్లో జరుగుతున్న పనులను జిల్లా స్థాయి అధికారులు గ్రామాలకు వెళ్లి అక్కడే ప్రజల మధ్య బస చేసి మరుసటి రోజు అనగా నేడు గురువారం ఉదయం గ్రామంలో అన్ని వార్డులలో అధికారులు తిరిగి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని మంత్రి నిరంజన్ రెడ్డి ఆధికారులను ఆదేశించడం జరిగింది. మండలంలోని తొలి విడతగా 6 గ్రామాలకు పంపిస్తున్న మంత్రికి మండల ప్రజాప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో పరిపాలన ప్రజల దగ్గరికి వెళ్లే విధంగా ఆలోచించి ప్రజలకు నేను మీ కుటుంబ సభ్యునిగా ఉన్నానని కష్టనష్టాల్లో భాగస్వామిపి అవతానని మంత్రి భరోసా ఇస్తున్నట్లు మండల తెరాస నాయకులు తెలిపారు.

డా.బి.ఆర్ అంబేద్కర్‌కు పూలమాల వేయని షర్మిల
- బడుగు, బలహీన వర్గాలు, బిసిల గురించి మాట్లాడితే నమ్మేది ఎవరు
- షర్మిలపై బిజెపి మహిళా ప్రజాప్రతినిధుల ఆగ్రహం

మాట్లాడుతున్న బిజెపి మహిళా ప్రజా ప్రతినిధులు

నడిగడ్డ, ఆగస్టు 24 ప్రభాతవార్త : మీ వారు రాసి ఇచ్చిన స్క్రిప్ట్ చదివిన షర్మిల ఆమె చేపట్టిన పాదయాత్ర ఆశయం అర్థం కాలేదని బిజెపి మహిళా ప్రజా ప్రతినిధులు వ్యంగ్యంగా విమర్శించారు. రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు బండల పద్మావతి వెంకటరాములు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు మీరు చేసే పనులు చెప్పలేని మేనిఫెస్టోలో తెలంగాణ ప్రజలకు ఏమేమి హామీలిస్తున్నారో చెప్పలేదు కాని వ్యక్తిగతంగా విమర్శించడానికి మాత్రం ముందు వరుసలో ఉండి మరీ తిట్టారు. పాదయాత్రనా లేకుంటే విహార యాత్రనా అని ప్రశ్నించారు. మీకు వెన్నుపోటు వెళ్లిపోయిన ఈ నియోజకవర్గ ఎమ్మెల్యేను విడిచి డికె అరుణను విమర్శించడం తగదన్నారు. 2014కు ముందు మీరు చేపట్టిన పాదయాత్రలో నువ్వు మాట్లాడిన ప్రతి మాట ఎవరు మరవలేదు. నేను జగనన్న వదిలిన బాణాన్ని అన్నావు తప్ప తెలంగాణకు మేము పూర్తిగా మద్దతు తెలుపుతున్నానని చెప్పని వ్యక్తులు ఈ రోజు తెలంగాణ ప్రజల తో నాకు కుటుంబ బాంధవ్యాలు ఉన్నాయి అని చెప్పున్న నీకు సిగ్గు అనిపించడం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణ రైతులను నట్టేట ముంచుతున్న నీ అన్న (ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి)ను విమర్శించకుండా డికె అరుణను విమర్శిస్తావా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందుగా ఆంధ్రప్రదేశ్‌లో మీ అన్న ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి మీద పోటీచేసి గెలిచి రా అప్పుడు నిన్ను, నా పార్టీని నమ్ముతామన్నారు. అంతేకాని మీరు, మీ అన్న, మీతల్లి తెలంగాణ ప్రజలను మోసం చేయడానికి కొత్త కొత్త నాటకాలు మొదలుపెట్టారని తెలంగాణ ప్రజలకు అర్థమయిందని ఎలా బుద్ధి చెప్పాలో అలానే బుద్ధి చెబుతామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు అక్కల రమాదేవి, కౌన్సిలర్లు రజక జయశ్రీ, కబీర్ దాసు, అనిత, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు సమత, భారతి తదితరులు ఉన్నారు.

వీఆర్ఏల సమ్మెకు సీపీఎం మద్దతు..

వీఆర్ఏ లకు మద్దతు ప్రకటిస్తున్న సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్

అమరచింత, ఆగస్టు 24 ప్రభాతవార్త: వీఆర్ఏ ల నిరవధిక సమ్మెకు సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 10,21,22 తేదీలలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రాష్ట్ర వ్యాప్తంగా సామూహిక రిలే నిరాహార దీక్షలు జరిగాయని, జూలై 23న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి జరిగిందని, జూలై నుండి నేటి వరకు 31 రోజులుగా వీఆర్ఏ లు తమ హక్కుల సాధన కోసం, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని నిరవధిక సమ్మె చేస్తున్నారుఆయన పేర్కొన్నారు. ఈ సమ్మెకు సీపీఎం సంపూర్ణ మద్దతు తెలుపుతుందని అన్నారు. 2020 సెప్టెంబర్ 9న ముఖ్యమంత్రి కేసీఆర్ నిండు అసెంబ్లీలో వీఆర్ఏ లకు పేస్కేలు తరహాలో వేతనాలు ఇస్తానని, వారసులకు ఉద్యోగాలు ఇస్తానని, విద్యార్హతను బట్టి ప్రమోషన్లు ఇస్తానని, డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తానని హామి ఇచ్చారు గుర్తు చేశారు. హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు గడిచిన నేటికి హామీలు నీటిమీద మూటలు అయ్యాయి ఆయన మండిపడ్డారు. వెంటనే ఈ హామీలు అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా వీఆర్ఏ లు జేఏసీ గా ఏర్పడి డైరెక్ట్ రిక్రూట్మెంట్ వీఆర్ఏ ల వారసత్వ ఉద్యోగులు కలిపి పెద్ద వారసత్వ వీఆర్ఏ లు ఐక్యంగా సమ్మెను నిర్వహిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి దిగివచ్చి బేషజాలకు పోకుండా ఈ సమ్మెను, సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని ఆయన కోరారు. లేనిచో రాబోయే కాలంలో సమ్మెను ఉధృతం చేస్తామని, సమరశీల పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ఎన్ రమేష్, వీఆర్ఏ లు మునిస్వామి, గోవర్ధన్, శ్రీను, వెంకటన్న, నరసింహులు, రవి, తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాము
- అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు
- కలెక్టరేట్‌కార్యాలయం ముందు వంటావార్పు ద్వారా ఉద్యమ కార్యాచరణ చేపడతాం
- సిపిఎం మండల కార్యదర్శి ఎస్. మల్లేష్

మాట్లాడుతున్న ఎస్.మల్లేష్, సిపిఎం నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

అచ్చంపేట అర్బన్,ఆగస్టు 24 ప్రభాతవార్త : పోలీసులు అత్యుత్సాహంతో చేపట్టిన ముందస్తు అరెస్టులను ఖండిస్తున్నామని సిపిఎం మండల కార్యదర్శి ఎస్. మల్లేష్ అన్నారు. పేద ప్రజలకు డబుల్ బెడ్‌రూం ఇండ్ల కేటాయింపుపై గత మూడు రోజులుగా చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సత్ఫలితాల నివ్వకపోవడంతో డబుల్ బెడ్‌రూం ఇండ్ల ముట్టడికై సిపిఎం పార్టీ ఇచ్చిన పిలుపు సందర్భంగా బుధవారం అచ్చంపేట పట్టణంలోని మహెంద్రనగర్ కాలనీలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు వర్ధం పర్వతాలు, ఆర్. శ్రీను, కాలనీ మహిళలను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదల ఇండ్లకై గత మూడు రోజుల నుండి శాంతియుతంగా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలకు ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేనందున డబుల్ బెడ్‌రూం ఇండ్లను ముట్టడిస్తామని ముందస్తుగానే చెప్పినప్పటికి గత రాత్రినుండి పోలీసులు అత్యుత్సాహంతో మమ్మల్ని ఎక్కడికక్కడే అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆరోపించారు. 2013లో నిరుపేదలకు ఇండ్ల స్థలాల పట్టాలకై సిపిఎం పార్టీ చేసిన పోరాటాల ఫలితంగా సర్వే నంబర్ 211లో 1142 మందికి గత ప్రభుత్వం నిరుపేద ప్రజలకు ఇచ్చిన ఇండ్ల స్థలాల లే అవుట్‌లను ప్రస్తుత తెరాస ప్రభుత్వం చెడగొట్టి డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మించి సంవత్సర కాలం పూర్తి చేసుకున్నా నేటివరకు ఆ ఇండ్లను నిరుపేదలకు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుండి ఇండ్ల స్థలాల పట్టాలు పొందిన వారికి ఇండ్లు కేటాయించాలని 2018 నుండి తహసిల్దార్, ఆర్డీఓలకు ఎన్నో పర్యాయాలు దరఖాస్తు చేసుకున్నా స్పందన లేనందునే గత మూడు రోజుల నుండి రిలే నిరాహార దీక్షలు చేపట్టామని స్పందించకపోతే 24న డబుల్ బెడ్‌రూం ఇండ్లను పేదలు ఆక్రమించుకుంటారని ముందే తెలిపామని గుర్తు చేశారు. అక్రమ అరెస్టులను తాలూకాలోని ప్రతిపక్ష పార్టీలు, ప్రజాసంఘ పార్టీలు, మేధావి వర్గమంతా ఇటువంటి అక్రమ అరెస్టులను ఖండించాలని విజ్ఞప్తి చేశారు. ఇండ్ల కేటాయింపుపై ఎమ్మెల్యే గువ్వల బాలరాజు నాన్చివేత ధోరణిని ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపే ప్రసక్తే లేదని, పేదలకు ఇండ్లను కేటాయించే వరకు కలెక్టర్ కార్యాలయం ముందు వంటావార్పులతో నిరసనలు చేపట్టే కార్యాచరణ చేస్తామని తెలిపారు. అరెస్టయిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్. దేశ్యానాయక్, ఆర్. శ్రీనివాసులు, నాయకులు శంకర్ నాయక్ పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

బండి సంజయ్ దీక్షలో పాల్గొన్న దేవరకద్ర బాలన్న

బండి సంజయ్ దీక్షలో పాల్గొన్న దేవరకద్ర బాలన్న

అడ్డాకుల, ఆగస్టు 24, ప్రభాతవార్త: బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్రను మంగళవారం పోలీసులు భగ్నం చేసి సంజయ్‌ని అరెస్టు చేసి గృహ నిర్బందంలో ఉం చారు. రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతి రేకంగా బండి సంజయ్ బుదవారం తన స్వగృహంలో చేపట్టిన నిరసన దీక్షలో బిజెపి రాష్ట్ర నాయ కులు దేవరకద్ర బాలన్న పాల్గొని దీక్షకు సంఘీబావం తెలిపారు. ఈ కార్యక్ర మంలో దేవరకద్ర నియోజకవర్గం బిజెపి నాయకులు పాల్గొన్నారు.

అందుబాటులోకి ఫైబర్ గ్యాస్ సిలిండర్‌లు..

పాన్‌గల్, ఆగస్టు 24 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ లో ఫైబర్ గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉన్నట్లు ఏజేన్సీ నిర్వాహకులు ఈశ్వర్ జి తెలిపారు. బుధవారం ఆయన ఏజెన్సీ కార్యాలయంలో ఫైబర్ గ్యాస్ సిలిండర్ ను ప్రదర్శించారు. ప్రస్తుత తిరుపతి సిలిండర్ బుడ్డికి ఫైబర్ గ్యాస్ బుడ్డికి తేడాను వివరించారు. ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన ఫైబర్ గ్యాస్ సిలిండర్ ను మహిళలు అతి సునాయసంగా ఇంట్లోకి తీసుకెళ్లవచ్చని ఇనుప సిలిండర్ కు ఫైబర్ సిలిండర్ కు బరువులో చాలా తేడా ఉందన్నారు. భద్రతా ప్రమాణాలతో తయారు చేసిన ఫైబర్ సిలిండర్ లను కేంద్ర ప్రభుత్వం వాడకానికి అనుమతులు ఇవ్వడంతో పాన్‌గల్ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో వినియోగదారుల సౌకర్యార్థం ఫైబర్ సిలిండర్ బుడ్డిలను అందుబాటులో ఉంచామని ఆయన తెలిపారు.

దళితులు కుండలో నీళ్లుతాగితే చంపుతారా..
- కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బాలరాజు

విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న బాలరాజు

అడ్డాకుల, ఆగస్టు 24, ప్రభాతవార్త: దళితులు కుండలో నీళ్లుతాగితే చంపుతారా, అని కుల వివక్ష పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు మునగాల శెట్టి బాలరాజు ప్రశ్నించారు. బుదవారం మండల కేంద్రంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాజస్థాన్ రాష్ట్రంలోని జలోర్ జిల్లాలోని సురానా గ్రామంలోని సరస్వతి విధ్యా మందిర్ ప్రయివేటు పాఠశాలలో ఇంద్ర మెగ్వాల్ (9) దళిత విధ్యార్థి కుండలో నీళ్లు త్రాగడానికి వెళితే అగ్ర కులానికి చెందిన ఉపాధ్యాయుడు అడ్డుకొని కొట్టి చంపటం దారుణమని వాపోయారు. ఈ ఘటనపై పూర్తి విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు రమేష్, నరసింహ, మనోహర్, ప్రశాంత్, దేవిపుత్ర, తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో యువతపాత్ర అంశంపై సెమినార్

సెమినార్‌లో విధ్యార్థులకు అవగహన కల్పిస్తున్న బాలకృష్ణ

**దేవరకద్ర రూరల్,ఆగస్టు 24 ప

ఆర్యవైశ్యుల అభ్యున్నతికి పాటుపడతా
- యువజన సంఘం నూతన అధ్యక్షుడు గుడిపల్లి ప్రవీణ్

జడ్చర్ల, ఆగస్టు 24 ప్రభాతవార్త : ఆర్యవైశ్యుల అభ్యున్నతికి అనునిత్యం కృషి చేస్తానని ఆర్యవైశ్య యువజన సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గుడిపల్లి ప్రవీణ్ అన్నారు. స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయంలో నూతన కమిటి ప్రమాణ స్వీకారం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా కండె కృష్ణ, కోశాధికారిగా ఆకుతోట గోవర్ధన్, అదనపు ప్రధాన కార్యదర్శిగా బూరుగు శ్రీధర్, ఉపాధ్యక్షులు సంయుక్త కార్యదర్శి మెంబర్లతో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పాలాది రామ్మోహన్ ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి రామకృష్ణ, పట్టణ అధ్యక్షులు కొట్ర మధుబాబు, దేవాలయం అధ్యక్షులు దాచేపల్లి చంద్రయ్య, నాయకులు ఆగిరు కుమారస్వామి, ఏలిశెట్టి మురళీకృష్ణ, సోమిశెట్టి సత్యనారాయణ శెట్టి, ముటుపూర్ విజయ్, పాలాది జయకృష్ణ, అమరవాది ప్రభు తదితరులు పాల్గొన్నారు.

నూతనంగా ఎన్నికైన ఆర్యవైశ్య యువజన సంఘం కమిటి

ఉచిత సత్యసాయి కుట్టు శిక్షణకు మహిళలు దరఖాస్తు చేసుకోవాలి

నాగర్‌కర్నూల్, ఆగస్టు 24 ప్రభాతవార్త : భగవన్ శ్రీ సత్యసాయిబాబా 97వ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని మహిళలకు వివిధ కుట్టు శిక్షణలో 40 రోజుల పాటు ఉచిత శిక్షణ కొరకు ఈనెల 28 వరకు మహిళలు దరఖాస్తులు చేసుకోవాలని నాగర్‌కర్నూల్ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ హకీం విశ్వప్రసాద్, సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్టు కన్వీనర్ ఎలిమె ఈశ్వరయ్య తెలిపారు. మహిళలు సాధికారత సాధించుటకు, ఆర్థిక అభివృద్ధి దిశలో సమాజంలో ముందడుగు వేయడంలో భాగంగా సత్యసాయి సేవా సంస్థలు మహిళలకు 40 రోజుల పాటు ఉచితంగా మహిళా టైలరింగ్ శిక్షణ, మగ్గం వర్క్, జ్యూట్ బ్యాగుల తయారీ వంటి శిక్షణలలో మహిళా శిక్షకురాలుచే 40 రోజులపాటు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సత్యసాయి మందిరంలో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. బయోడేటా వివరాలతో పాటు ఒక ఫొటో తీసుకుని నేరుగా సాయి మందిరంలోని కార్యాలయంలో ఈనెల 28 వరకు దరఖాస్తులు అందజేయాలని వారు సూచించారు. వారికి శిక్షణ సమయంలో ఉచితంగా భోజనం, నివాస వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి జిల్లాలోని మహిళలు అధిక సంఖ్యలో వినియోగించుకోవాలని కోరారు.

మహిళలు కళలను నిజం చేసుకోవడానికి ఐక్యం కావాలి

అమరచింత, ఆగస్టు 24 ప్రభాతవార్త: స్వయం సహాయకె మహిళా సంఘాల సభ్యులు తమ కళలను నిజం చేసుకోవడానికి కుటుంబ సమేతంగా ఐక్యంగా ఆలోచన చేయాలని డిఆర్‌డిఎ జిల్లా శిక్షణ అధికారులు రాంబాబు, చంద్రశేఖర్ రావులు అన్నారు. బుధవారం అమరచింత మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఆదర్శ మహిళా సంఘాలుగా ఎలా తీర్చిదిద్దుకోవాలో అమరచింత, మదనాపూర్, చిన్నంబావి మండలాల ఏపీఎం, సీసీ, వీఓఏ, అమరచింత మండల మహిళలకు, మంగళ, బుధవారం లలో శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో మహిళా స్వయం సహాయక సంఘాల మహిళలు వచ్చే 5 సంవత్సరాలలో తమ కళలను కుటుంబ సభ్యులతో కలిసి నిజం చేసుకోవడానికి ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. శిక్షణ తీసుకున్న సీసీ, వీఓఏ లు రేపటి గ్రామాలలో ప్రత్యేక గ్రామ సంఘాల సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. మహిళా స్వయం సాయక సంఘాలలో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వాలన్నారు. ఈశిక్షణలో డీపీఎం ఫైనాన్స్ శ్రీశైలం, డీపీఎం ఐబీ బాషా నయక్, సబీట ఆడిటర్ చంద్రశేఖర్ రావు, ఏపీఎం లు వెంకటస్వామి, కృష్ణవేణి, మద్దిలేటి, సీసీ లు తిరుపతమ్మ, రాజు, బీసన్న, తిరుపతి, విజయలక్ష్మి, ఉసెనమ్మ, వీఓఏ లు పావని, రంగన్న, లక్ష్మన్న, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

మహిళలకు శిక్షణ ఇస్తున్న దృశ్యం

భక్తి శ్రద్ధలతో బోనాల వేడుకలు

వెల్దండ, ఆగస్టు 24, ప్రభాతవార్త: వెల్దండ మండల కేంద్రంలో పోచమ్మ, మల్లమ్మ బోనాల పండుగ భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి గ్రామ పంచాయతీ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి నుంచి సర్కార్ బోనంతో ప్రారంభమైన ఊరేగింపు ఆయా దేవాలయాల వద్దకు చేరుకొని మహిళలు తీసుకొచ్చిన బోనం కుండల్లోని నైవేద్యాలను గ్రామ దేవతలకు సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు. డప్పు వాయిద్యాల మధ్య బోనం కుండల ఊరేగింపులు, పోతు రాజుల విన్యాసాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జంగిలి నిరంజన్, ఎంపీటీసీలు ఉమా విజయేందర్‌రెడ్డి, చలిచీమల జ్యోతి నిరంజన్, నాయకులు శశిపాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వార్డు సభ్యులు ఎర్ర శ్రీను, లింగం ముదిరాజ్, ఆనంద్, శ్రీను, మల్లేష్, దేవేందర్, శేఖర్, సుధాకర్‌రెడ్డి, జంగాచారి, శ్రీనివాసులుతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, యువ నాయకులు, ఉన్నారు.

బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న దృశ్యం

కొనసాగుతున్న సీపీఎం దీక్షలు

కల్వకుర్తి, ఆగస్టు 24, ప్రభాతవార్త: కల్వకుర్తిలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను పేదలకు పంచాలని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు బుధవారం 2వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.ఆంజనేయులు, సీపీఎం పార్టీ నాయకులు బాలస్వామి, జగన్, మంతయ్య, సీఐటీయూ నాయకులు మొగులయ్యలు దీక్షలు కూర్చొన్నారు. దీక్షలను సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు గీతమ్మ, జిల్లా నాయకులు ఎపీ మల్లయ్యలు ప్రారంభించారు. దీక్షలకు టీడీపీ పార్టీ తాలూకా ఇన్‌చార్జి బ్రహ్మం, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు పెద్దయ్యయాదవ్‌లు సంఘీభావం తెలిపి మాట్లాడారు. కల్వకుర్తి పట్టణంలో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం పూర్తైనప్పటికి మిగిలిన కొద్ది పాటి పనిని కావాలని నిలిపి పేదలకు పంచకుండా తాత్సారం చేస్తున్నారని, అప్పుడు, ఇప్పుడంటూ మభ్య పెడుతూ ప్రజలకు మాయమాటలు చెప్పి మోసగిస్తున్నారన్నారు. స్థలం ఉంటే ఇల్లు నిర్మించుకోవడానికి రూ.3లక్షలు ఇస్తామన్న ప్రభుత్వం ఎప్పటి నుంచి ధరఖాస్తు చేసుకోవాలి, ఎక్కడ చేసుకోవాలని చెప్పకుండా బూటకపు మాటలు చెబుతున్నారని, గ్రామాల్లో టీఆర్ఎస్ నాయకులను తిరగనివ్వకుండా చేస్తే సమస్యలు పరిష్కారం ప్రారంభమవుతాయన్నారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా నాయకులు చింత ఆంజనేయులు, నాయకులు గోపాల్, సాయిలు, బీసీ సంక్షేమ సంఘం తాలూకా ఇన్‌చార్జి రాములు, చంద్రమ్మ తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

జల శక్తి అభియాన్‌పై జిల్లాస్థాయి అవగాహణ

బిజినేపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త: మండల పరిధిలోని పాలెం కేవికేలో బుధవారం జల శక్తి అభియాన్‌పై జిల్లాస్థాయి కిసాన్ మేలా అవగాహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కేవికే కోఆర్డినేటర్ ప్రభాకర్‌రెడ్డి కేవికేలో చేపట్టిన వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఇతివృత్తం, క్యాచ్ ద రెయిన్ అనే ట్యాగ్‌లైన్‌తో పనిచేస్తుందని తెలిపారు. ఇది వాతవరణ పరిస్థితులకు తగిన రెయిన్ వాటర్ ఆర్.డబ్ల్.హెచ్.ఎస్, రూపొందించడానికి రాష్ట్రాలు మరియు వాటాదారులను ప్రోత్సహించడం, వర్షాకాలం ముందు స్ప్రింక్లర్లు, డ్రిప్‌లు, పామ్ పాండ్‌లు, పరిరక్షణ సాగు పద్ధతులు వంటివాటిపైన ఆవగాహణ కల్పించారు, పారం పాండ్‌ల నిర్మాణం, నానబెట్టిన గుంతలు మరియు భూగర్భ జలాల పెంపులో వాటి పాత్ర గురించి వివరించారు. పోలానికి ఉద్యానవన పంటలకు ప్రాణాలను కాపాడే నీటి పారుదలను ఆందించడంలో పామ్‌పాండ్‌లు ప్రదాన పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ నర్సింగరావు, డిపియం సుధాకర్, శాస్రవేత్తలు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కేవికే కో ఆర్డినేటర్ ప్రభాకర్

వహీద్ మొబైల్ కమ్యూనికేషన్ నూతన ఫోన్‌ను లాంఛ్ చేసిన దౌలు

గద్వాల, ఆగస్టు 24 ప్రభాతవార్త : వహీద్ మొబైల్ కమ్యూనికేషన్/ రాజీవ్ మార్గ్ విఐవి 20 ప్రొ ఫోన్‌ను లాంచ్ చేయడం జరిగింది. ఫోన్ ధర రూ.37,000లు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏడవ వార్డు కౌన్సిలర్ విష్ణుప్రియ దౌలు, కమ్యూనికేషన్ యజమాని వహీద్, కంపెనీ ప్రమోటర్ అఫ్రోజ్‌లు పాల్గొన్నారు.

అభివృద్ధి మాది.. మత ఘర్షణలు వారివి

- కొందరు కులమతాల గొడవలు కావాలని కోరుకుంటున్నారు
- ప్రతిపక్ష పార్టీలది పదవులు కూడా అమ్ముకున్న సంస్కృతి
- టిఆర్ఎస్ పార్టీలో కష్టపడే వారికి తగిన గుర్తింపు
- పనిచేసే ప్రభుత్వానికి అందరు అండగా నిలవాలి
- టిఆర్ఎస్ పార్టీ చేరికల కార్యక్రమంలో మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 24 ప్రభాతవార్త : టిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం కష్టపడి పని చేస్తుంటే కొన్ని మతతత్వ శక్తులు మత ఘర్షణలు సృష్టించాలని ప్రయత్నిస్తున్నాయని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. హనుమాన్‌పుర మెహరున్నిసా మజీద్ సమీపంలో ఏర్పాటు చేసిన టిఆర్ఎస్ పార్టీలోకి చేరికల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాంగ్రెస్ నాయకుడు అన్వర్‌తో సహా పి. పాండు, రహీం, బషీర్ సహా పలువురు మహిళలు సహా సుమారు 200ల మంది అధికార పార్టీలో చేరారు. గులాబీ కండువాలు కప్పి మంత్రి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహబూబ్‌నగర్ పట్టణంలో కొందరు మత ఘర్షణలు చోటు చేసుకోవాలని కోరుకుంటున్నారని, ఇక్కడి ప్రజలు ప్రశాంతంగా ఉండడం వారికి ఇష్టం లేదని మంత్రి తెలిపారు. పార్టీలకతీతంగా పట్టణాన్ని ప్రశాంతంగా ఉండేలా చూసుకుందామని ఆయన పిలుపునిచ్చారు. ప్రతిపక్ష పార్టీలది పదవులు కూడా అమ్ముకున్న సంస్కృతి అని టిఆర్ఎస్ పార్టీలో కష్టపడే వారికే పదవులు వరిస్తాయన్నారు. పనిచేసే ప్రభుత్వానికి అందరు అండగా నిలబడాలని ఆయన కోరారు. ఒకప్పుడు మహబూబ్‌నగర్ లోని హనుమాన్‌పుర, పాత పాలమూరు, వీరన్నపేట, గణేష్‌నగర్ లాంటి ప్రాంతాలలో తాగునీటికోసం ప్రజలు అనేక కష్టాలు పడ్డారని దాంతో మిగతా సమస్యలను ప్రశ్నించడం కూడా మానేశారని తెలిపారు. 70 ఏళ్లుగా అధికారం అనుభవించిన నాయకులు స్థానిక సమస్యలను పట్టించుకోలేదన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత తాగునీరు. విద్య, వైద్యంతో సహా సమస్యలన్నింటిని తీర్చడంతో ప్రజలకు ప్రభుత్వంపై భరోసా ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కోరమోని నర్సింహులు, వైస్ ఛైర్మన్ గణేష్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శివరాజ్ , ప్రధాన కార్యదర్శి వినోద్, కౌన్సిలర్లు మునీర్, కట్టా రవికిషన్‌రెడ్డి, నాయకులు జీవన్‌కుమార్, చిన్న, సుభాష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి

ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

- ట్రాఫిక్ ఎస్సై విజయ్‌భాస్కర్

గద్వాల, ఆగస్టు 24 ప్రభాతవార్త : జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ పోలీసులు నిత్యం విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపడుతున్నారు. అలాగే గద్వాల ట్రాఫిక్ ఎస్సై విజయ్‌భాస్కర్, తన సిబ్బందితో కలిసి పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ప్రతిరోజు తనిఖీలు చేపట్టి వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ చలాన్లు విధిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానే బుధవారం పట్టణంలోని వైఎస్ఆర్ సర్కిల్ కూడలి వద్ద ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ విజయ్ భాస్కర్ మాట్లాడుతూ డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్‌పై, ప్రయాణీకుల భద్రత విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల విషయంలో తగు సూచనలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు డ్రైవింగ్ చేస్తున్నప్పుడు సంయమనం పాటించాలని, సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేయరాదని నిర్దేశించిన వేగంతో మాత్రమే ఆటోను నడపాలని, పట్టణ ప్రాంతాల్లో ఆటో స్టాండ్ల వద్ద మాత్రమే నిలపాలని, ఇతర వాహనదారులకు ఇబ్బంది కలిగించే విధంగా పార్కింగ్ చేయరాదని, ఓవర్ టేకింగ్ చేస్తున్నప్పుడు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆటో డ్రైవర్లు తమ వాహనం యొక్క సరైన ధృవపత్రాలు, నంబర్ ప్లేట్ లేకపోవడం, యూనిఫామ్ లేకపోవడం లాంటి 15 ఆటోలను గుర్తించి పట్టుకున్నారు. పట్టణంలో ప్యాసింజర్లను ఎకి ్కంచుకుని తిరిగి ఆటో క్యాబ్ వాహనాల డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫాం ధరించడమే కాకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ తమ వాహనాలకు కనిపించే విధంగా నంబర్ ప్లేట్, వాహన ధృవపత్రాలు ఉండాలని గతకొన్ని నెలల కింద అధికారుల నేతృత్వంలో సమావేశం ఏర్పాటు చేసి ముందుగా చెప్పినప్పటికి ఆటో డ్రైవర్లు తమ తీరు మార్చుకోవడం లేదంటూ పోలీసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, ట్రాఫిక్ సిబ్బంది రాజాశేఖర్ బలరాం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ట్రాఫిక్ ఎస్సై

మున్సిపల్ కార్యాలయంలో అవినీతికి పరాకాష్ట

- అఖిలపక్ష ఐక్య వేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్

వనపర్తి టౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త: మున్సిపాలిటీ లో స్వీపింగ్ మిషన్ తేవడం, స్క్రాప్ పాత ట్రాక్టర్లు అమ్మడం అవసరం లేకున్న రూ.67లక్షలతో సెకండ్ హ్యాండ్ లో తెచ్చిన స్వీపింగ్ మిషన్ ఒక మూలకు పడేసిన వైనం ఆశ్చకరంగా ఉందని, పాత ట్రాక్టర్లను, మరియు ట్రాక్టర్ యొక్క బాడీలను స్క్రాప్ రూపంలో అమ్మడం ఒక పెద్ద కుంభకోణమే అని అచల పక్ష ఐక్య వేదిక అధ్యక్షుడు సతీష్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు రెక్కలు ముక్కలు చేసుకొని సంపాదించిన డబ్బులను ట్యాక్స్‌ల రూపంలో మున్సిపాలిటీకి చెల్లిస్తే ఆ డబ్బులతో మున్సిపాలిటీ అధికారులు, ప్రజాప్రతినిధులు విచ్చలవిడిగా అనవసరంగా ఖర్చు పెడుతూ, కొత్త ట్రాక్టర్లు, ఆటోలు తెచ్చి పాత ట్రాక్టర్లను మరియు విడి సామాన్లు స్క్రాప్ రూపంలో రాత్రికి రాత్రి అమ్మేసిన విషయాలను అచలపక్ష ఐక్యవేదిక వెలుగులోకి తెచ్చి చూయించిన కూడా నేటి వరకు సంబందిత అధికారులు పట్టించుకోకుండా ఉన్నారంటే, ఎవరెవరికి ఎంత మామూలు ముడుతున్నాయొ తెలియడం లేదని ఆయన విమర్శించారు. గత కొన్ని నెలలుగా రోడ్డు వెడల్పు పనులు జరుగతున్న విషయం అందరికి తెలిసిందే మరియు మిషన్ భగీరథ తో రోడ్లన్నీ ధ్వంసం అయిన విషయం తెలిసింది మరీ ఈ స్వీపింగ్ మిషన్ తెచ్చి ఎక్కడి రోడ్లు ఊడవాలనుకున్నారని ఆయన ప్రశ్నించారు. రోడ్డే లేకుండా రోడ్లు ఊడవడానికి అంత పెద్ద స్వీపింగ్ మిషన్ తెచ్చి మూలకు పడేయడం వీరి మామూళ్ల భాగవతానికి నిదర్శనం అని అన్నారు. గతంలో మేము పోరాటం చేసి ఈ స్వీపింగ్ మిషన్ అవసరం లేదని, రోడ్లన్నీ పూర్తయ్యాక తెచ్చి ప్రజాధనాని్ అవసరాలకు ఉపయోగించాలని చెప్పినా వినకుండా ఆ స్వీపింగ్ మిషను మున్సిపాలిటీ ముందు పెట్టి తమ ఘనతను చాటుకుంటున్నారు పెద్దలు అని అన్నారు. ప్రజలు మీకు ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేసుకుంటూ వార్డులల్లో ఒక పని చేయకపోగా ఫోటోలకు ఫోజులిచ్చుకుంటూ, నెలాఖారులో మీటింగ్ లు పెట్టుకొని తమకు ఇష్టం వచ్చినట్లు నిధులు ఖర్చు చేయడం అధికార దుర్వినియోగమేనని అన్నారు. కనుక వీటిపై ఎంక్వయిరీ చేసి ప్రజా ధనాన్ని కాపాడాలని అచల ఐక్య ఐక్యవేదిక డిమాండ్ చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు వెంకటేష్, కార్యదర్శి రమేష్, సభ్యులు నందిమళ్ల చంద్రమౌళి, అడ్వకేట్ ఆంజనేయులు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

స్వీపింగ్ మిషన్ దగ్గర పరిసరాలను పరిశీలిస్తున్న అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు

గోషామహాల్ ఎమ్మెల్యే రాజాసింగ్ బెయిల్‌ను వెంటనే రద్దు చేయాలి

-కల్వకుర్తి ముస్లిం జేఏసీ

కల్వకుర్తి, ఆగస్టు 24, ప్రభాతవార్త: సోషల్ మీడియా వేధికగా ఈ నెల 22వ తేదీన మొహమ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసిన గోషామహాల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్‌ను పోలీసులు అరెస్ట్ చేసి బెయిల్‌పై విడుదల చేయడం పట్ల కల్వకుర్తి ముస్లిం జేఏసీ నాయకులు తీవ్రంగా ఖండించారు. మొహమ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాజాసింగ్ బెయిల్‌ను వెంటనే రద్దు చేసి చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం కల్వకుర్తి ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో పట్టణంలోని జామ మస్జీద్ నుంచి బస్టాండ్ వరకు ప్లకార్డులతో ఎమ్మెల్యే రాజాసింగ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు. విడుదల చేసిన ఎమ్మెల్యే రాజాసింగ్‌ను వెంటనే అరెస్ట్ చేసి చట్టరీత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రాజాసింగ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ సైదులు, ఎస్ఐ రమేష్‌లు గట్టిబందోబస్తు చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ షేక్ ఏజాస్, ఎంఐఎం, టీఆర్ఎస్ పార్టీల అధ్యక్షులు అబ్దుల్ సత్తార్, జనతా ఖాదర్, మత గురువు వఖీల్ హుసామి, ముస్లిం జేఏసీ నాయకులు మసూద్, నాసర్‌ఖాన్, కరోనా టీం ఖాదర్, హసేన్, ఖుద్దుస్, అచల్, గౌస్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే రాజాసింగ్ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న ముస్లిం జేఏసీ నాయకులు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

వంగూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త: ప్రమాదవశాత్తు గాయపడి చికిత్సలు చేయించుకోలేని అభాగ్యులను ఆదుకొని వారి ప్రాణాలను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ పథకాన్ని ప్రవేశ పెట్టిందని టీఆర్ఎస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. బుధవారం వంగూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. పోల్కంపల్లి గ్రామానికి చెందిన సురేష్ రూ.54500లు, చింతపల్లి గ్రామానికి చెందిన లక్ష్మయ్యకు రూ.60వేలు, ఉమ్మాపూర్ గ్రామానికి చెందిన రాములుకు రూ.43500లు, నిజాంబాద్ గ్రామానికి చెందిన సాయిలుకు రూ.54వేలు, తుమ్మలపల్లి గ్రామానికి చెందిన స్వాతికి రూ.28వేలు, వెంకటాపూర్ గ్రామానికి చెందిన సంధ్యకు రూ.20వేల చొప్పున మంజూరైన చెక్కులను టీఆర్ఎస్ పార్టీ నాయకులు అందించారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల మంజూరుకు కృషి చేసిన సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు లాలుయాదవ్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు అంజి, కేటీఆర్ సేవా సమితి అధ్యక్షులు ఆంకు సురేందర్, టీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు నాగేష్, రాజు, ఆంజనేయులు ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న నాయకులు

క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవం

అమరచింత, ఆగస్టు 24 ప్రభాతవార్త: బుధవారం అమరచింత పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో 75వ భారత వజ్రోత్సవాల సందర్భంగా విద్యార్థులకు పాఠశాలలో నిర్వహించిన ఆట పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా వైస్ చైర్మెన్ సయ్యద్ కలాంపాషా మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా వైస్ చైర్మెన్ ఖాజా కుతుబుద్దీన్ ఆదేశానుసారం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో 75వ స్వతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా విద్యార్థులకు క్రీడలకు క్రీడలు నిర్వహించడం జరిగిందని, స్వతంత్ర్య మహా సంగ్రామంలో దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు సైతం పణంగా పెట్టి, ఎందరో ప్రాణత్యాగం చేశారు. అలాంటి మహనీయులను స్మరిస్తూ వారి త్యాగాలను గుర్తు చేస్తూ 75వ భారత వజ్రోత్సవాల సందర్భంగా మహనీయుల జీవిత చరిత్ర విద్యార్థులకు వివరిస్తూ విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు కరుణాకర్, డిఎంఆర్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు పి.బాలస్వామి, నీటి సంఘం అధ్యక్షుడు జయసింహారెడ్డి, రెడ్ క్రాస్ సభ్యులు సర్దార్ బేగ్, టీచర్ వెంకటయ్య, ఉపాధ్యాయురాలు వైదూర్య, సుశీల, శారద, ఎం.భారతి, శ్రీదేవి, హసీనా బేగం, తదితరులు పాల్గొన్నారు.

బిజెపి నాయకుల మౌనదీక్ష

జడ్చర్ల, ఆగస్టు 24 ప్రభాతవార్త : రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ చేపట్టిన బిజెపి మహా సంగ్రామ యాత్రను భగ్నం చేయడానికి టిఆర్ఎస్ ప్రభుత్వం పన్నుతున్న కుతంత్రాలకు నిరసనగా జడ్చర్ల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పూలె విగ్రహం దగ్గర బుధవారం మౌనదీక్ష కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు సామల నాగరాజు, కౌన్సిలర్ కుమ్మరి రాజు, మండల అధ్యక్షుడు రమేష్‌జీ, ఓబిసి జిల్లా అధికార ప్రతినిధి మధు, నగర ప్రధాన కార్యదర్శి వెంకట్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, ఓబిసి మోర్చా మండలాధ్యక్షుడు అనంత కిషన్, బిజెవైఎం పట్టణ అధ్యక్షుడు పిట్టల నరేష్, ఎస్సీ మోర్చా టౌన్ అధ్యక్షుడు జగదీష్, బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, జిల్లా కిసాన్‌మోర్చా అధికార ప్రతినిధి బుక్క నవీన్, కార్యవర్గ సభ్యులు మల్లేష్, గోపాల్, ఉపాధ్యక్షుడు మామిళ్ల పవన్‌కుమార్, ఎస్టీ మోర్చా శంకర్‌నాయక్, శివ, రమేష్ పాల్గొన్నారు.

మౌనదీక్ష చేపట్టిన బిజెపి నాయకులు

26న సామూహిక వరలక్ష్మి వ్రతాలు

నాగర్‌కర్నూల్, ఆగస్టు 24 ప్రభాతవార్త : జిల్లా కేంద్రంలో కొల్లాపూర్ చౌరస్తా సమీపంలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో ఈనెల 26న శ్రావణ శుక్రవారం ఉదయం 10 గం.లకు మహిళలచే సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఛైర్మన్ వి. లక్ష్మిశేఖర్, ప్రధాన కార్యదర్శి ఎలిమె ఈశ్వరయ్యలు తెలిపారు. శ్రావణమాసం చివరి శుక్రవారం ఉదయం 9 గం.లకు సామూహిక గోమాత పూజా అనంతరం, ఆశ

ఆర్థిక సహాయం అందజేసిన కట్ట సంతోష్‌కుమార్

రాజాపూర్, ఆగస్టు 24 ప్రభాతవార్త : మండలంలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన పోలేపల్లి బాలకిష్టయ్య (59) అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. ఈ విషయాన్ని కట్ట సంతోష్‌కు తెలిపిన వెంటనే వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం ప్రకటించి అంత్యక్రియల ఖర్చుల కోసం 10 వేలు అందించారు. కార్యక్రమంలో అభిమన్యు యువసేన మండల అధ్యక్షులు, మాజీ సర్పంచ్ రామకృష్ణగౌడ్, రైతుబంధు గ్రామ అధ్యక్షులు చుక్క మల్లయ్య, టిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్, యెన్నం కుమార్, ఇస్తారయ్య, యాదగిరి, వెంకటయ్యగౌడ్, చంద్రయ్య, సత్యం, మల్లేష్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువసేన సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేస్తున్న నాయకులు

బాలకృష్ణయ్య మృతి తీరనిలోటు -మాజీ ఎమ్మెల్యేలు మల్లురవి, ఎర్రశేఖర్

రాజాపూర్,ఆగస్టు 24 ప్రభాతవార్త : మండలంలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన పోలేపల్లి బాలకిష్టయ్య (59) అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. ఈ విషయం తెలిసిన వెంటనే జడ్చర్ల మాజీ ఎమ్మెల్యేలు టిపిసిసి అధికార ప్రతినిధి డా. మల్లురవి, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్‌లు వచ్చి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. కార్యక్రమంలో రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు గోపాల్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, బాచిరెడ్డి, పోలేపల్లి యాదయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు, మాజీ అధ్యక్షులు లింగం, దత్తాత్రేయ, బంటు, శ్రీను, షబ్బీర్, ఆంజనేయులు, మల్లేష్, అనిల్, నరేష్, రాములు, రవి, భరత్, రాము, గ్రామస్తులు పాలరాంరెడ్డి పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు

బండిసంజయ్ అరెస్టుకు నిరసనగా బిజేపి నిరసనదీక్ష

దేవరకద్ర రూరల్, ఆగస్టు 24 ప్రభాతవార్త: బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్ అక్రమ అరెస్టుకు నిరసనగా దేవరకద్రలో బుధవారం బిజేపి నిరసనదీక్ష చేపట్టింది. మండల బిజేపి శాఖ అధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. దీక్షలో బిజేపి సీనియర్ నాయకుడు, యంపీటీసీ యజ్ఞభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్‌ను అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొండ అంజన్‌కుమార్‌రెడ్డి,నాయకులు చంద్రశేఖర్, శివకుమార్, రాజు, జితేందర్‌రెడ్డి, నరేశ్‌చారి, శేఖర్‌రెడ్డి, శ్రీశైలంచారి, రాజుయాదవ్, అనిల్‌కుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రకాశ్, శివ, బాలరాజు, రవికుమార్, వెంకట్రామరెడ్డి, కుర్వ వీరేశ్, బీరప్ప, అభి పాల్గొన్నారు.

దేవరకద్రలో నిరసన దీక్ష చేస్తున్న బిజేపి నాయకులు

దళితులపై దాడులు అరికట్టాలి : కేవీపీఎస్

మహబూబ్‌నగర్ టౌన్, అగస్టు 24, ప్రభాతవార్త: దళితులపై దాడులు అరికట్టాలని కేవీపీఎస్ పట్టణ కార్యదర్శి ఆదివిష్ణువర్ధన్ అన్నారు. రాజస్థాన్ రాష్ట్రంలో దళిత బాలుడిని టీచర్ కొట్టడంతో చికిత్స పొందుతూ చనిపోయిన ఘటనను నిరసిస్తూ బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదురుగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక దేశంలో దళితులపై దాడులు , హత్యలు, అత్యాచారాలు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు.స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు గడిచినప్పటికీ దళితులపై వివక్షత, దాడులు, కొనసాగడం దుర్మార్గం అన్నారు.దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలు, మైనార్టీలు, మహిళలకు రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజస్థాన్‌లో ఉపాధ్యాయుడి కొట్టడంతో మరణించిన విద్యార్థి కుటుంబానికఇ కోటి రూపాయలు పరిహారం ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మునగాల శెట్టి బాలరాజు, పట్టణ అధ్యక్షులు సత్యం, నాయకులు శ్రీను, జహంగీర్, మనోహర్, సయ్యద్ జహంగీర్,బానుచందర్ పాల్గొన్నారు.

కార్పోరేట్ సంస్థల లాభాలకోసమే చట్టాల సవరణ - సీపీఏం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ

మహబూబ్‌నగర్ టౌన్, అగస్టు 24, ప్రభాతవార్త: కార్పోరేట్ సంస్థల లాభాల కోసమే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చట్టాల సవరణ చేపడుతుందని సీపీఏం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ అన్నారు. బుధవారం జరిగిన సీపీఏం జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం హిందుత్వ ముసుగులో మత వైషమ్యాలు సృష్టించి మరోసారి అధికారంలోకి రావాలని చూస్తుందని విమర్శించారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన కార్పోరేట్ శక్తులకు10లక్షల కోట్ల ధనాన్ని రాయితీ ఇచ్చిందన్నారు. వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసేందుకే నల్లచట్టాలు తెచ్చిందన్నారు. ప్రజా సంపదను ఆదాని, అంబానీలకు దోచిపెడుతుందని ఆరోపించారు.గాంధీ, నెహ్రూ, భగత్‌సింగ్‌ల చరిత్రలను తొలగించి సావర్కర్ వంటి దేశద్రోహుల చరిత్రను నమోదు చేస్తుందన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో హిందుత్వశక్తుల పాత్రలేదని, విద్యావైద్య రంగంలో కాషాయికరణ, ప్రైవేటీకరణ విధానాలతో చరిత్రను వక్రీకరించబూనుకుంటుందన్నారు. బీజేపీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధనాలపై సమరశీల పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఏం జిల్లా కార్యదర్శి ఏ.రాములు, నాయకులు కిల్లె గోపాల్,ఎన్.కురుమూర్తి, పద్మ, చంద్రకాంత, మోహన్, దీప్లానాయక్ పాల్గొన్నారు.

బండి సంజయ్ అరెస్టును ఖండిస్తూ బిజెపి నాయకుల రాస్తారోకో

కృష్ణ,ఆగస్టు 24 ప్రభాతవార్త : నారాయణపేట జిల్లా ఉమ్మడి మాగనూరు మండల కేంద్రంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ అక్రమ అరెస్టును ఖండిస్తూ భారతీయ జనతా పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో బుధవారం రాస్తారోకో నిర్వహించారు. బిజెపి జిల్లా నాయకులు కనకరాజ్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఓబల్పూర్ సర్పంచ్ నారాయణ, కొత్తపల్లి సర్పంచ్ తిమ్మప్ప, సింగిల్ విండో డైరెక్టర్ లింగప్ప,ఆంజనేయులుగౌడ్,రవి పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి - ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జడ్చర్ల, ఆగస్టు 24 ప్రభాతవార్త : జడ్చర్ల మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో నిరంతరం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు శివాజీనగర్‌లో రూ. 25 లక్షల వ్యయంతో నిర్మించబోయే పెద్దమోరి డ్రైనేజీ కమ్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం 5వ వార్డు నాగసాలలో రూ. 8 లక్షలతో నిర్మించిన లారీ అసోసియేషన్ భవనాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా లారీ అసోసియేషన్ ప్రాంగణం నుండి మెయిన్‌రోడ్డు వరకు సిసి రోడ్డు కొరకు అసోసియేషన్ వారు అభ్యర్థించగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సానుకూలంగా స్పందించారు. త్వరలోనే సిసి రోడ్డును మంజూరు చేసి పనులను ప్రారంభిస్తామని తెలిపారు. ఈసందర్భంగా ఆయన స్థానికులను ఉద్దేశించి మాట్లాడుతూ గతంతో పోలిస్తే జడ్చర్ల పట్టణం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

వనపర్తిని విద్యా రంగంలో తీర్చిదిద్దడమే లక్ష్యం - మంత్రి

వనపర్తి టౌన్,ఆగస్టు 24 ప్రభాతవార్త: ఈ విద్యాసంవత్సరం నుండి ఇంజనీరింగ్ కళాశాలలో తరగతులు ప్రారంభమౌతున్న నేపథ్యంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు వనపర్తి కళాశాలను ఎంచుకోవాలని మంత్రి ఒక ప్రకటనలో కోరారు. తెలంగాణలో 5వ జేఎన్‌టియు ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఇప్పుడు ప్రారంభమౌతున్నదని అందుకు ఆనందంగా వ్యక్తం చేశారు. వనపర్తిని విద్యారంగంలో తీర్చిదిద్దడమే లక్ష్యం, ఇంజనీరింగ్ విద్య కోసం విద్యార్థులు వనపర్తి ఇంజనీరింగ్ కళాశాలను ఎంచుకోవాలని మంత్రి కోరారు.

కేసీఆర్ ముందు చూపు ఫలితమే పెరిగిన భూగర్భ జలాలు

- రాష్ట్రంలో అత్యధికంగా భూగర్భ జలాలు పెరిగిన జిల్లా వనపర్తి జిల్లా

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 24 ప్రభాతవార్త: వనపర్తి జిల్లాలో 4.40 మీటర్ల లోతులో భూగర్భ జలాలు ఉన్నట్లు మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో భూగర్భ జల విభాగం గ్రౌండ్ వాటర్ రిసోర్స్ అసిస్మెంట్ రూపొందించిన వనపర్తి జిల్లా భూజల వనరుల పుస్తకాన్ని విడుదల చేసిన మంత్రి. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధికంగా భూగర్భ జలాలు పెరిగిన జిల్లాగా వనపర్తి నిలిచిందని ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపు ఫలితమే పెరిగిన భూగర్భ జలాలుఅని మంత్రి అన్నారు. దశాబ్దాల పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను రెండేళ్లలో రన్నింగ్ ప్రాజెక్టులుగా మలిచామని కేవలం మూడేళ్లలో కాళేశ్వరం నిర్మాణం తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ అనుకూల విధాలనాలకు నిదర్శనం అని మంత్రి తెలిపారు. ఇట్టి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం వచ్చే ఏడాది మొదటి దశ అందుబాటులోకి వస్తుందని ఒకప్పుడు ప్రాజెక్టులు ఉన్న నీళ్లు లేని దుస్థితి ఉండేదని నేడు రాష్ట్రంలోని ప్రాజెక్టులన్ని నిండు కుండల దర్శనం ఇస్తున్న వడిసి పట్టుకోవడానికి రిజర్వాయర్ లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. దాదాపు 5 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్న కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కింద కనీసం 4 టీసెం లు కూడా నీళ్లు నింపుకనే రిజర్వాయర్లు కూడా నిర్మించలేదని గత పాలకులు కేవలం పేరుకే తెలంగాణలో ప్రాజెక్టులో కట్టారని కానీ వాటి నుండి ప్రయోజనం రైతాంగానికి చేరకుండా చేశారని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వంలో కాలువల ద్వారా, చెరువులు, కుంటలు నింపే అవకాశం ఇవ్వడం మూలంగా నేడు భూగర్భ జలాలు గణణీయంగా పెరిగాయని ఆనందం వ్యక్తం చేశారు. ఎనిమిదేళ్ల కేసీఆర్ ముందు చూపు ఫలితంగానే సాగు నీటి వసతి మూలంగా పల్లెలు పచ్చబడి వలసలు ఆగిపోయాయని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, జడ్పీచైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి, అదనపు కలెక్టర్ (లోకల్‌బాడీ)ఆశీశ్ సంగ్వాన్, తదితరులు పాల్గొన్నారు.

భూ జల వనరుల పుస్తకాన్ని విడుదల చేస్తున్న మంత్రి కలెక్టర్, జడ్పీ చైర్మెన్

తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చిన కెసిఆర్

- వైఎస్ హయాంలో పథకాలు ఏవి..?

- అవినీతిలో కూరుకుపోయిన అలంపూర్ ఎమ్మెల్యే

- ఎర్రవల్లి చౌరస్తా బహిరంగ సభలో వైఎస్ షర్మిల

ఇటిక్యాల,ఆగస్టు 24 ప్రభాతవార్త : బంగారు తెలంగాణ చేస్తానని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. పాదయాత్రలో భాగంగా బుధవారం ఆమె ఇటిక్యాల మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎర్రవల్లి చౌరస్తా పాదయాత్ర బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ కెసిఆర్ హయాంలో ఎనిమిదేళ్ల కాలంలో ప్రతి కుటుంబానికి 4 లక్షల అప్పులు పేరుకుపోయాయన్నారు. గత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి హయాంలో అన్ని వర్గాల ప్రజలు మెచ్చే సంక్షేమ పథకాలు చేపట్టగా ఆ పథకాల జాడ నేడు ఎక్కడుందని ప్రశ్నించారు. 131వ రోజు పాదయాత్ర సందర్భంగా షర్మిలకు ఎర్రవల్లి చౌరస్తాలో ఘనంగా స్వాగతం పలికారు. మునుగోడు ఉప ఎన్నిక కోసం కెసిఆర్ వంగి వంగి దండాలు పెడుతున్నారని విమర్శించారు. 8 ఏళ్ల పాలనలో సీఎం ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేరలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలంపూర్ నియోజకవర్గంలో అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే అవినీతి అక్రమాలకు తెరతీశారని ఆరోపించారు. దళిత బంధు పథకంలో కమిషన్లు తీసుకుంటున్నారని అదేవిధంగా ఎమ్మెల్యే కుమారుడు ఇసుక మాఫియా దందా నడుపుతున్నారని ఆమె ఆరోపించారు. అలంపూర్‌లో నివాసం ఉండకుండా కర్నూల్‌లో నివాసముంటూ ఇక్కడి ప్రజా ప్రతినిధులు ప్రజలకు ఏం సేవ చేస్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక రథసారథి వేపూర్ సోమన్న, పాదయాత్ర ఇంఛార్జి రాంరెడ్డి, అలంపూర్ నియోజకవర్గ ఇంచార్జి ప్రేమ్‌రాజు, గద్వాల ఇంచార్జి రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్ర సందర్భంగా బహిరంగ సభలో మాట్లాడుతున్న వైఎస్ షర్మిల

అక్రమ అరెస్టులపై బిజెపి నాయకులు సంగాల అయ్యపురెడ్డి ఆగ్రహం

నడిగడ్డ,ఆగస్టు 24 ప్రభాతవార్త : బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్, బిజెపి ఎమ్మెలే్ య రాజాసింగ్‌ల అరెస్టులను బిజెపి సీనియర్ నాయకులు అయ్యపురెడ్డి తీవ్రంగా ఖండించారు. మొహమ్మద్ ప్రవక్తపై రాజాసింగ్ విడుదల చేసిన వివాదాస్పద విడియోపై పోలీసులు రాజాసింగ్‌ను అరెస్టు చేయడం లిక్కర్ స్కామ్‌లో సీఎం కెసిఆర్ కూతురు ఎమ్మెల్సీ కవితకు సంబందం ఉందని ఆరోపిస్తూ నిన్న కవిత ఇంటిదగ్గర బిజెపి కార్యకర్తలకు నిరసనకు దిగారు. వారి అక్రమ అరెస్టుకు నిరసనగా దీక్ష చేయాలని బండి సంజయ్ నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో దీక్షకు దిగిన బండి సంజయ్ దీక్ష భగ్నం చేసి పోలీసులు అరెస్టు చేయడం తగదన్నారు. ఇలా ఇద్దరు కీలక నేతలను అరెస్టు చేయడం పట్ల బిజెపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీరి అరెస్టులను తీవ్రంగా ఖండించారు. వీరిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేసులతో, అరెస్టులతో బిజెపిని అడ్డుకోలేరని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మునుగోడులో టిఆర్ఎస్ నిర్వహించిన బహిరంగ సభ ఫెయిల్ అయిందని బిజెపి నిర వ్హించిన సభ గ్రాండ్ సస్సెస్ కావడాన్ని ఆ పార్టీ జీర్ణించుకోలేకపోతుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని కెసిఆర్ ఖూనీ చేస్తున్నారని, ప్రగతి భవన్ ప్లాన్‌లో భాగంగానే బండి సంజయ్ అరెస్టు చేశారని అయ్యపురెడ్డి మండిపడ్డారు.

టిఆర్ఎస్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి -ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

చిన్నవడ్డెమాన్ గ్రామంలో ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

చిన్నచింతకుంట, ఆగస్టు 24 ప్రభాతవార్త : టిఆర్ఎస్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయని దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని చిన్న వడ్డెమాన్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఐమాక్స్ లైట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కెసిఆర్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని ఆయన అన్నారు. దేశంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో అమలు కావడం లేదన్నారు. పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి హర్షవర్ధన్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ బి. ప్రభాకర్, జిల్లా రైతు సమన్వయ కమిటి సభ్యులు కరుణాకర్‌రెడ్డి, మండల టిఆర్ఎస్ నాయకులు వట్టెం రాము, పల్లమర్రి గ్రామ సర్పంచ్ రవిందర్‌రెడ్డి, టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

వజ్ర సంకల్పం పేరుతో వార్డు పర్యటనల బస కార్యక్రమం..

వనపర్తి టౌన్,ఆగస్టు 24 ప్రభాతవార్త: రాష్ట్రంలో తొలిసారి మంత్రి నిరంజన్ రెడ్డి సూచన మేరకు వనపర్తి వజ్ర సంకల్పం పేరుతో వివిధ శాఖలకు చెందిన అధికారులతో వార్డు నిద్రలో భాగంగా వనపర్తి మున్సిపాటిలీ పరిధిలోని 30వ వార్డులో జిల్లా స్థాయి అధికారుల పర్యటన ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఫైర్ స్టేషన్ అధికారి చంద్రశేఖర్ గౌడ్, మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మెన్ ల ఆధ్వర్యంలో వార్డు పర్యటన ప్రారంభమైంది. స్థానిక 30వ వార్డులో జంగిడిపురం, న్యూటౌన్ కాలనీ, ఐజయ్య కాలనీ, సాయినగర్ కాలనీలలో వీధివీధి తిరుగుతూ సమస్యలను అధికారులు రికార్డు చేసుకున్నారు. కాలనీ ప్రజలు, మహిళలు, అసోసియేషన్ సభ్యులు పెద్దఎత్తున పాల్గొని అధికారులకు వినతిప త్రం అందజేశారు. మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు వార్డు వర్యటనల బస కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రజల సమస్యల ను నేరుగా అధికారులు తెలుసుకుంటున్నందుకు మంత్రికి ధన్యవాదా లు తెలిపారు. నూతన కాలనీలు కావడంతో అనేక సమస్యలు నూత న డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్ల నిర్మాణం, కరెంట్ సమస్యలు అధికారు ల దృష్టికి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని ప్రజలు కోరారు. మున్సిపల్ వైస్ చైర్మెన్ ఈ సందర్భంగా కాలనీ వాసులందరు అభినందించారు. అంతకు ముందు వార్డు ప్రజలు వార్డు పర్యటనకు వచ్చినటువంటి జిల్లా అధికారి చంద్రశేఖర్ కు, మున్సిపల్ టీపీఎస్ సుధాకర్ కు ఘనస్వాగతం పలికారు. అనంతరం రాజీవ్ గృహకల్ప దగ్గర ఉన్న ఎస్సీ, ఎస్టీ హాస్టల్‌లో విద్యార్థుల బాగోగులను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ వైస్ చైర్మెన్ అనంతరం వార్డు నిద్రలో భాగంగా హాస్టల్ ను రాజీవ్ గృహకల్ప లో నివసించే ప్రజల సమస్యలపై అధికారులు ఆరా తీశారు.

వార్డు నిద్ర కార్యక్రమానికి విచ్చేస్తున్న అధికారులకు ఘన స్వాగతం పలుకుతున్న దృశ్యం

రాజీవ్ గృహకల్ప దగ్గర ఉన్న ఎస్టీ హాస్టల్‌లో విద్యార్థులను ఆరా తీస్తున్న అధికారులు

దాడి చేసిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి

- గురువారం ఎస్పీకి ఫిర్యాదు చేస్తాం

- న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు అనంతరెడ్డి

- నాకు నా కుటుంబానికి ప్రాణహాని ఉంది

- న్యాయవాది నర్సింగ్‌రావు

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 24 ప్రభాతవార్త : న్యాయవాది నర్సింగ్‌రావుపై మంగళవారం జరిగిన పాశవిక దాడిని ఖండించారు. బుధవారం న్యాయవాది సంఘ భవన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బాధిత న్యాయవాది నర్సింగ్‌రావు, ఆయన కుమారుడు దుర్గాప్రసాద్‌లతో కలిసి మాట్లాడారు. న్యాయవాది, ఆయన కుమారుడుపై దాడి చేసిన వారిపై హత్యాయత్నం ఐపిసి సెక్షన్ 307 కేసు నమోదు చేసి వారిని రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే న్యాయవాదులను హత్యలు చేస్తున్న సంఘటనలు బాధాకరమన్నారు. కారణాలు ఏవైనా న్యాయవాదులపై దాడికి పాల్పడడం మంచిది కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇన్ని సంఘటనలు జరుగుతున్నా వెంటనే మాట్లాడకపోవడం ఆందోళన కలిగిస్తుందని అన్నారు.

నాకు, నా కుటుంబానికి ప్రాణహాని ఉంది.

– న్యాయవాది నర్సింగ్‌రావు

నాకు, నా కుటుంబానికి టిఆర్ఎస్ నాయకుల నుంచి ప్రాణహాని ఉందని న్యాయవాది నర్సింగ్‌రావు చెప్పారు. న్యాయవాదుల సంఘం కార్యాలయ భవనంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వాట్సాప్ గ్రూప్‌లో నేను జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిపై నేను ఎటువంటి అసభ్యకర పోస్టు పెట్టలేదని అన్నారు. నేను పెట్టిన పోస్టుపై ఆయన అనుచరులు సాయి, శ్రీకాంత్, మరో నలుగురు కలిసి సోమవారం సాయంత్రం నా ఇంటికి వచ్చి నాపై దాడి చేశారన్నారు. నా న్యాయవాది కార్యాలయాన్ని, అందులోని కంప్యూటర్, ఫైల్స్, అన్ని ధ్వంసం చేశారన్నారు. అడ్డు వచ్చిన నా కొడుకు దుర్గాప్రసాద్‌పై కూడా దాడి చేశారన్నారు. నేను ఆ తరువాత పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసినా పోలీసులు సరైన రీతిలో స్పందించలేదని, నన్ను వెంబడించి పోలీస్ స్టేషన్ సమీపంలో ఎమ్మెల్యే అనుచరలు ఇటుకతో నా తలపై దాడి చేశారన్నారు. ఆ రాత్రి సిఐకి చెప్పినా ఫలితం లేదని ఆరోపించారు. నేను వెంటనే న్యాయమూర్తికి కూడా ఫిర్యాదు చేశానని చెప్పారు. ఎమ్మెల్యేను ప్రశ్నించినందువల్ల నాకు, నా కుటుంబానికి ప్రాణహాని ఉందని మాకు రక్షణ కల్పించాలని కోరారు. సమావేశంలో న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి లక్ష్మారెడ్డి, కార్యదర్శి కృష్ణ, మహిళా న్యాయవాది సాహితి, కార్యవర్గ సభ్యుడు మల్లికార్జున్, మీడియా సెల్ కార్యదర్శి తగిలి కృష్ణ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న న్యాయవాదులు

రెండు బైకులను ఢీకొట్టిన కారు -ఒకరు మృతి, ముగ్గురికి తీవ్ర గాయాలు

లింగాల,ఆగస్టు 24 ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, ముగ్గురు గాయాలపాలైన సంఘటన బుధవారం మండల పరిధిలోని రాంపూర్ చౌరస్తా వద్ద చోటు చేసుకుంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జంగమునిపల్లి గ్రామం నుండి ఎల్లకంటి తిరుపతయ్య, దొండల బాలచంద్రయ్య అనే ఇద్దరు వ్యక్తులు తమ స్వగ్రామమైన రాంపూర్‌కు ఎఫ్‌జడ్ బైక్‌పై వెళ్తూ రాంపూర్ చౌరస్తా వద్ద రహదారి దాటుతున్న సమయంలో లింగాల నుండి తెల్కపల్లి వైపు వెళ్తున్న టిఎస్ 29 జి 6063 అనే నంబర్ గల కారు బైక్‌ను ఢీకొట్టడంతో అక్కడికక్కడే రాంపూర్ గ్రామానికి చెందిన ఎల్లికంటి తిరుపతయ్య (30) మృతి చెందాడు. దొండల బాల చంద్రయ్యకు కాలు విరిగింది. వేగంగా ఢీకొట్టిన కారు అదే సమయంలో తెల్కపల్లి వైపు నుండి బాకారం గ్రామానికి వస్తున్న బైక్‌ను కూడా ఢీకొట్టడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు ఆంజనేయులు, బాలపీరులకు కూడా తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనలో రెండు బైకులు పూర్తిగా దెబ్బతినగా కారుకు బెలూన్ ఓపెన్ కావడంతో అందులో ఉన్న వారు క్షేమంగా బయట పడ్డారు. సంఘటన స్థలానికి ఎస్సై రవి చేరుకుని పంచనామా నిర్వహించారు. తీవ్ర గాయాలైన వారిని ప్రభుత్వ ఆసుపత్రికి ప్రైవేట్ వాహనంలో తరలించారు. సంఘటన స్థలం దగ్గర మృతి చెందిన తిరుపతయ్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవి తెలిపారు. మృతుడికి భార్య హేమలత, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

సంఘటన స్థలం వద్ద పంచనామా నిర్వహిస్తున్న ఎస్సై

గ్రామాల అభివృద్ధికే వజ్ర సంకల్ప పల్లె నిద్ర.. - జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా

ఖిల్లాఘనపురం,ఆగస్టు 24 ప్రభాతవార్త: మండల కేంద్రంలో జిల్లా బాలుర ఉన్నత పా